WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
మంగళవారం 05 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 218
పేజీలు: 08 | వెల: రూ.2:00



## మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

**మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరిక**

వాషింగ్టన్,ఆగస్ట్4(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరోసారి తన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. ఇటీవల భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధిస్తున్నట్లు- ప్రకటించిన ట్రంప్.. తాజాగా మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరించారు. ఇప్పటికే భారత్‌పై విధించిన 25 శాతం ప్రతీకార సుంకాలు

మిగతా 2 లో..





## రూ.7.08లక్షల కోట్ల జీఎస్టీ పన్ను ఎగవేత

**కేంద్రమంత్రి పంకజ్ చౌదరి వెల్లడి**

న్యూఢిల్లీ,ఆగస్ట్4(సాక్ష్యం): 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఐదు సంవత్సరాల్లో దాదాపు రూ.7.08లక్షల కోట్ల పన్ను ఎగవేతను కేంద్ర జీఎస్టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారు. ఇందులో దాదాపు రూ.1.79లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసాలు ఉన్నాయని కేంద్రం తెలిపింది. ఆర్థిక సహాయ మంత్రి

మిగతా 2 లో..





# నిర్మాణ నిర్ణయం అప్పటి సీఎం కేసీఆర్‌దే

## బ్యారేజీల నిర్మాణంలో కేసీఆర్‌దే తుది నిర్ణయం

- నిపుణుల కమిటీ నివేదికను పక్కన పెట్టారు
- నీటి లభ్యత లేదన్నది సహేతుక కారణం కాదు
- బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం జరగలేదు
- టెండర్లు, ఓ అండ్ ఎం డిజైన్, నాణ్యతలో లోపాలు
- కాళేశ్వరం నివేదికపై అధికారుల కమిటీ అధ్యయనం

హైదరాబాద్,ఆగస్ట్4(సాక్ష్యం): కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అధికారుల కమిటీ అధ్యయనం చేసింది. దీని సారాంశాన్ని సిద్ధం చేసింది. అందులోని వివరాల ప్రకారం.. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మాణ నిర్ణయం అప్పటి సీఎం కేసీఆర్‌దేనని నిర్ధారించారు. నిపుణుల కమిటీ- నివేదికను అప్పటి సీఎం కేసీఆర్, నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు పక్కకు పెట్టారు. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదన్నది సహేతుక కారణం కాదు. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం జరగలేదు. వ్యాప్కోస్ నివేదిక, డీపీఆర్ కంటే ముందే బ్యారేజీలకు సిద్ధం అయ్యారు. టెండర్లు, ఓ అండ్ ఎం డిజైన్, నాణ్యతలో లోపాలున్నాయి. బ్యారేజీల నిర్మాణానికి పూర్తి బాధ్యత అప్పటి సీఎం కేసీఆర్‌దే. జవాబుదారీతనం, పాలనాపరమైన విధానాలు పాటించలేదు. పాలనా విధానాలు అనుసరించకుండా హరీశ్‌రావు ఆదేశాలు ఇచ్చారు. ఆర్థిక జవాబుదారీ తనాన్ని అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్

మిగతా 2 లో..

## కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తీసుకుంటాం

లక్షకోట్ల ప్రాజెక్టు కుంగిపోవడం బాధాకరం

అసెంబ్లీలో చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన

హైదరాబాద్,ఆగస్ట్4(సాక్ష్యం): కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదికకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు.

మిగతా 2 లో..

## అన్నింటికీ కేసీఆర్ వ్యక్తిగతంగా బాధ్యుడు

- మేడిగడ్డ బ్యారేజ్‌పై న్యాయ విచారణ చేయిస్తాం
- రాజకీయాలకు తావు లేకుండా విచారణ
- తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్పు
- ప్రాజెక్టుపై అప్పటి క్యాబినెట్ భేటీలో చర్చించలేదు
- నాటి నీటిపారుదల మంత్రి నిర్ణయం చట్టబద్ధం కాదు
- కాళేశ్వరం కోసం అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు
- జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కేమార్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్4(సాక్ష్యం): కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గత పాలకులు అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు తెచ్చారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. క్యాబినెట్ భేటీ- అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులతో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. రూ.38వేల కోట్లతో తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. మేడిగడ్డకు మార్చారని చెప్పారు. భారీగా తెచ్చిన అప్పులతో చేపట్టిన కాళేశ్వరం.. భారత రాష్ట్ర సమితి హయాంలోనే కూలిపోయిందన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై

మిగతా 2 లో..

## కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్

కొందరిని అరెస్ట్ చేసిన భయపడేదిలేదు

కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టాలి

పార్టీ శ్రేణులకు కేసీఆర్ పిలుపు



గజ్వేల్,ఆగస్ట్4(సాక్ష్యం): కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన

మిగతా 2 లో..

## సరిహద్దుల్లో చైనా ఆక్రమణలు

- రాహుల్ వ్యాఖ్యలపై సుప్రీం ఘాటు హెచ్చరిక
- ఆధారాలు ఉన్నాయా అంటూ ప్రశ్నలు



న్యూఢిల్లీ,ఆగస్ట్4(సాక్ష్యం): సుప్రీంకోర్టు సోమవారం రాహుల్ గాంధీకి గట్టి హెచ్చరికలు జారీ చేసింది. 2020 గల్వాన్ వ్యాలీలో జరిగిన ఘర్షణల గురించి ఆయన చేసిన కామెంట్స్ కారణంగా ఈ హెచ్చరిక చేసింది. రాహుల్, తన భారత్ జోడో యాత్రలో చైనా 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిందని, ప్రధాని నరేంద్ర మోదీ దాన్ని సరెండర్ చేశారని పేర్కొన్నారు. ఆ మాటలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్

## బీఆర్ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

మహబూబ్‌నగర్,ఆగస్ట్4(సాక్ష్యం): భారత్ రాష్ట్ర సమితి పార్టీకి పెద్ద షాక్‌గా మాజీ ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు డా. గువ్వల బాలరాజు రాజీనామా చేశారు. సోమవారం తన పదవులు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా

మిగతా 2 లో..

## జార్ఖండ్ మాజీ సీఎం శిబూ సోరెన్ కన్నుమూత

- ఎక్స్ వేదికగా వెల్లడించిన జార్ఖండ్ సిఎం హేమంత్
- సంతాపం ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ



రాంచి,ఆగస్ట్4(సాక్ష్యం): ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూసోరెన్ (81) కన్నుమూశారు. మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ దిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. మన ప్రియనేత దిశోమ్ గురూజీ మనల్ని విడిచివెళ్లిపోయారు. నాకు సర్వం కోల్పోయినట్టుగా ఉంది' అని ఉద్వేగపూరితంగా రాసుకొచ్చారు. ప్రస్తుతం బిహార్‌లో భాగమైన రామ్‌గఢ్ జిల్లాలో శిబూసోరెన్ జన్మించారు. ఆయన సతీమణి పేరు రూపీ సోరెన్. ఆయనకు నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు హేమంత్, బసంత్, దుర్గా సోరెన్. కుమార్తె పేరు అంజలి. 2009లో దుర్గా సోరెన్

మిగతా 3 లో..

## సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం

పోలీసులకు వరుస ఫిర్యాదులు రాక

మరో నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు





హైదరాబాద్,ఆగస్ట్4(సాక్ష్యం): సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ సంస్థ నిర్వాహకులు ఐవీఎఫ్ చికిత్సకు వచ్చిన వారిని సరోగసి పేరిట మోసం చేసి డబ్బులు తీసుకున్నారని ఫిర్యాదులు అందాయి. పలువురు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో ఈ మేరకు గోపాలపురం పోలీసులు మరో 4 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. తమకు అందించిన మెడికల్ రిపోర్టులు

మిగతా 3 లో..

# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్



## హైదరాబాద్ నుంచే 4 శాతం ఫార్మా ఉత్పత్తులు

## 2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ

### లిల్లీ ఫార్మా కంపెనీ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

హైదరాబాద్ ,ఆగస్ట్4(సాక్ష్యం): లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్ కు గుర్తింపు లభించిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లో ఫార్మా కంపెనీలకు జినోమ్ వ్యాలీ ప్రత్యేకమైనది అన్నారు. అమెరికాకు చెందిన ఫార్మా కంపెనీని, గచ్చిబౌలిలో ప్రముఖ లిల్లీ ఫార్మా కంపెనీని సిఎం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడుతూ..2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ ఉంటుందని తెలియజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం తెలంగాణ నుంచే అందిస్తామని, హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు, అత్యధిక వ్యాక్సిన్లు తయారవుతున్నాయని అన్నారు. పరిశ్రమలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు. హైదరాబాద్‌ను భవిష్యత్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా మారుస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. 2000లకు పైగా లైఫ్ సెన్సెస్ కంపెనీలు హైదరాబాద్ లో ఉన్నాయని చెప్పారు.

మిగతా 2 లో..





## తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

### హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

హైదరాబాద్ ,ఆగస్ట్4(సాక్ష్యం): కొన్నిరోజులుగా వర్షాలు లేక పంటలు ఎండుతున్న రైతులకు వాతావరణం చల్లటి జల్లులకబురు చెప్పింది. సోమవారం తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్‌లో కుండపోత వాన కురవటంతో రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని ముందుగా వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అనుకున్నట్లుగానే వర్షాలు రాష్ట్రం అంతటా విస్తరించాయి.

మిగతా 3 లో..

## బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

### ఇందిరాపార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష

హైదరాబాద్,ఆగస్ట్4(సాక్ష్యం): ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా చేపట్టిన 72 గంటల నిరాహార దీక్షను విరమిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు.

మిగతా 3 లో..



# సంపాదకీయం

## చట్టాలు కాలరాచి.. నీతివాక్యాలు మాట్లాడడమా ?

బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ మారడంపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పెద్దగా సంచలనం కలిగించ లేదు. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం ధర్మాసనం తీర్పు ఇచ్చినా పెద్దగా చర్చ సాగలేదు. ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడుతుందని బిఆర్ఎస్ ఆశపడింది. కానీ అలా జరగలేదు. అయితే ఈ విషయంలో ఎవరికి వారు తీర్పుపై తమకు అనుకూలంగా భాష్యాలు చెప్పుకున్నారు. నిజానికి చట్టాలను ఉల్లంఘిస్తున్న వారు చట్టాలను అమలు చేయాలని కోరడమే పెద్ద తప్పు. ఎన్నో చట్టాలను చట్టుబండలు చేసిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యేల విషయంలో మాత్రమే వారిని అనర్హులను చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చింది. ఎందుకంటే వారు అధికారంలో ఉండగా గంపగుత్తగా టిడిపి, సిపిఐ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్న విషయం ప్రజలు మరచిపోలేదు. వారిని ఎలా చేర్చుకున్నా తప్పే. ఎందుకంటే రాజకీయంగా నిజాయితీగా లేరని ఈ విషయం స్పష్టం చేసింది. దీనికి వక్రభాష్యాలు చెప్పడం బిఆర్ఎస్ నేతలు మానుకోవాలి. గొర్రెల స్కామ్‌లో వేయికోట్లు, కాళేశ్వరంలో లక్షకోట్లు, రైతుబంధులో వేలకోట్లు, ఈ ఫార్ములా రేసులో కొన్నికోట్లు ఇలా దోచుకుని చట్టాలను చట్టుబండలు చేసి, ప్రజాధనాన్ని దోచుకున్న వారికి ఫలాన చట్టం అమలు చేయాలని కోరడం లేదా డిమాండ్ చేయడం సరికాదు. అలాంటి అర్హత వారికి ఎప్పటికీ లేదు. అందుకే సుప్రీం తీర్పు వచ్చినా ప్రజల్లో ఎక్కడా పెద్దగా స్పందన కానరావడం లేదు. ఇక సుప్రీం తీర్పు అమలు చేయాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం గురించి ఓ విషయం చెప్పుకోవాలి. హైదరాబాద్‌లో ఉమ్మడి ఎపిలో వైఎస్ సిఎంగా ఉన్న సమయంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చారు. దీనిపై కోర్టులో నలిగి చివరకు సుప్రీం కోర్టు జర్నలిస్టులకు స్థలం అప్పగించాలని ఆదేశించింది. సుప్రీం చీఫ్ జస్టిస్ ఇచ్చిన ఆదేశాన్ని కూడా ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఆనాడు సుప్రీం తీర్పును పట్టించుకోని, అమలు చేయని పాలకులు బిఆర్ఎస్ నేతలు. తీర్పులను పట్టించుకోని వీరు పాలనకు అనర్హులు. చట్టాలను ఉల్లంఘించడం, వాటిని అమలు చేయకపోవడం, పూర్తిగా అవినీతిలో కూరుకు పోవడం,కుటంబ సభ్యులకే పదవులు కట్టబెట్టుకోవడం వంటి అనేక అరచకాలకు పాల్పడ్డవారు పాలకలుగా అనర్హులు. అలాంటి వారు సుప్రీం తీర్పు అమలుచేయాలని కోరడంలో అర్హత లేదు. ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉందని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. ఈ పరిస్థితుల్లో ఉప ఎన్నికలు వస్తే గెలుపు తమదే అన్న ధీమాతో బిఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించి ఉంటుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సహజంగానే ఉప ఎన్నికలు వస్తే ఇబ్బంది ఉంటుంది. అందుకే ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేసుకుంటున్నారు. నిజానికి పార్టీ ఫిరాయిస్తే అనర్హత వేటు పడుతుందన్న భయం లేకపోతే ఎమ్మెల్యేలు గెలిచిన పార్టీలో కాకుండా అధికారంలో ఉన్న పార్టీలో ఉంటారు. బిఆర్ఎస్ నుంచి ఏడాది క్రితమే మరో పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీతో జట్టు కట్టేవారు. ఇప్పటకే ఓ 20 మంది గోడదూకేవారు. ఈ నేపథ్యంలో ఎన్నికైన సభ్యులు చేజారి పోకుండా కాపాడు కోవడంతో పాటు, పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని పార్టీ శ్రేణుల్లో నమ్మకం కల్పించేం దుకు బీఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. అందుకే ఉప ఎన్నికలు రావాలని కోరుకుంటోంది. ఈ కారణంగానే మూడు నెలల తర్వాత ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఆ పార్టీ ప్రచారం చేసుకుంటోంది. నిజానికి ఒకప్పుడు చట్ట సభల స్పీకర్లు పార్టీలకు అతీతంగా, న్యాయబద్ధంగా నడుచుకొనేవారు. వారి నిర్ణయాలు పార్టీలకు అతీతంగా చట్టబద్దంగా ఉండేవి. కాలక్రమంలో స్పీకర్లు చట్టసభల్లో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల ప్రయోజనాలకు అనుగుణంగా స్పీకర్లు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. గత బిఆర్ఎప్ ప్రభుత్వ హయాంలో నాటి స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఇలాగే వ్యవహరించారు. పార్టీ ఆదేశాల మేరకు నడుచుకున్నారు. ఆనాడు లేని నిబంధనల గురించి ఇవాల బిఆర్ఎస్ వాదిస్తోంది. నిజానికి సభలోఅసలు చర్చకే ప్రాధాన్యం లేకుండా పోయింది. కేవలం ఇప్పుడే మళ్లీ అసెంబ్లీలో చర్చలు సాగుతున్నాయి. స్పీకర్లు సరైన నిర్ణయం తీసుకోక పోవడం వల్లనే స్పీకర్ల అధికారాల్లో జోక్యం చేసుకొవాలని సుప్రీం గడప తొక్కుతున్నారు. సర్వోన్నత న్యాయస్థానానికి సైతం పరిమితులు ఉన్నందున వివాదాలు సత్వరం పరిస్కారం కావడం లేదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేస్తుందని బీఆర్ఎస్ ఆశించింది. అప్పటికే పార్టీ ఫిరాయించిన వారిపై సుప్రీంకోర్టు చర్యలు తీసుకుంటుందని బలంగా చెప్పడం ద్వారా మరికొందరు పార్టీ ఫిరాయించకుండా బీఆర్ఎస్ అడ్డుకోగలిగింది. అయితే సుప్రీంకోర్టు తీర్పు ఆ పార్టీకి ఆశాభంగం కలిగించింది. ఫిరాయింపుల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్‌కు మూడు నెలల గడువు విధించింది. ఈ గడువుకు లోబడి స్పీకర్ నిర్ణయం తీసుకోని పక్షంలో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుంది. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండాలన్నా, చట్టసభలు–న్యాయ వ్యవస్థ మధ్య ఘర్షణ తలెత్తరాదన్నా నిర్ణయాలు తీసుకోవడంలో స్పీకర్‌కు పార్లమెంటు గడువు విధించాలని సుప్రీంకోర్టు తన తాజా తీర్పులో పేర్కొంది. స్పీకర్ వద్ద వివాదాలు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండడం సరికాదు. ఫిరాయింపుల నిరోధక చట్టం అపహాస్యం కాకుండా సత్వర చర్యలు తీసుకోవాలి. పాలకులుగా ఏ పార్టీ వారు ఉన్నా చట్టాలు సక్రమంగా అమలు కావాలి. అధికార పార్టీ ప్రయోజనాలు కాపాడటానికి స్పీకర్లు ప్రాధాన్యం ఇస్తున్నందున సమస్యలు వస్తున్నాయి. సకాలంలో నిర్ణయాలు వెలువడటం లేదు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన కొంత మంది ఎమ్మెల్యేలను నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ఇలా చేయడం అనైతికం, అక్రమం అని టీఆర్ఎస్ అధినేతగా ఉన్న కేసీఆర్ ఆక్రోశించారు. ఒక పార్టీ తరఫున గెలిచిన వారిని మరో పార్టీలో ఎలా చేర్చుకుంటారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక, ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ కూడా కాంగ్రెస్–తెలుగుదేశం –కమ్యూనిస్టు పార్టీలకు చెందిన సభ్యులను తమ పార్టీలో కలుపుకొన్నారు. అప్పట్లో శాసనసభలో కేసీఆర్‌కు బొటాబొటి మెజారిటీ మాత్రమే ఉన్నందున భయంతో వీరిని చేర్చుకున్నారు. అయినా ఆనాడు తప్పని వాదించిన కెసిఆర్ తరవాత అదే పద్దతిలో వెళ్లడం ముమ్మాటికీ తప్పుగానే భావించాలి. రెండోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అయినప్పుడు కూడా సభలో సొంతంగా కావల్సినంత మెజారిటీ ఉన్నా కాంగ్రెస్, తెలుగుదేశం సభ్యులను చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా లభించకుండా చేశారు. నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చిన కేసీఆర్ చర్యను అంతా ఆక్షేపించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమైంది. అప్పట్లో తన చర్యను సమర్థించుకున్న బిఆర్ఎస్‌కు ఇవాళ కాంగ్రెస్ చర్యలు వ్యతిరేకించడం సరికాదు. అందువల్ల స్పీకర్లు చట్టబద్దంగా వ్యవహరించాలి. పాలకులు చట్టబద్దంగా నడుచుకోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యం బలపడు తుంది.

# నిర్మాణ నిర్ణయం అప్పటి సీఎం కేసీఆర్‌దే

మొదటిపేజీ తరువాయి..

పాటించలేదు. కాళేశ్వరం బోర్డులో అధికారులు ఉన్నా వారికి సంబంధం లేదని ఈటల చెప్పారు. ప్రణాళిక, నిర్మాణం, ఓ అండ్ ఎం, నీటినిల్వ, ఆర్థిక అంశాలకు అప్పటి సీఎందే బాధ్యని అన్నారు. కాళేశ్వరంలో ఆర్థిక అవకతవకలు, నిబంధనల ఉల్లంఘన జరిగింది. ప్రాజెక్టు అధికారులు, నిర్మాణ సంస్థతో కుమ్మక్కయ్యారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో ప్రజాధనం దుర్వినియోగమైంది. బ్యారేజీలు దెబ్బతినడానికి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణం. నిర్మాణ స్థలం మార్పు, అంచనాల సవరింపులో అవకతవకలున్నాయి. డిజైన్ల లోపాలు, నాణ్యత తనిఖీలు లేకపోవడంతో నష్టం జరిగింది. ప్రజాధనం దుర్వినియోగానికి బోర్డు సభ్యులు కూడా బాధ్యులు. కాళేశ్వరం బోర్డులోని అధికారులపై క్రిమినల్ బీచ్ ఆఫ్ ట్రస్ట్ కింద చర్యలు తీసుకోవాలి. మేడిగడ్డ నిర్మాణంపై ఎల్ అండ్ టీ సంస్థకు ఎలాంటి సర్టిఫికెట్లు– ఇవ్వొద్దు. బ్యారేజీ ఏడో బ్లాక్‌ను ఆ సంస్థ పునరుద్ధరించాలి. ఇతర ఆనకట్టల్లో లోపాల సవరణ కూడా చేయాల్సిందే. ఈ వ్యయాన్ని ఎల్ అండ్ టీనే భరించాలని ఈ మేరకు నివేదిక సారాంశాన్ని అధికారుల కమిటీ– వెల్లడించింది.




## అన్నింటికీ కేసీఆర్ వ్యక్తిగతంగా బాధ్యుడు

మొదటిపేజీ తరువాయి..

న్యాయ విచారణ చేయిస్తామని గతంలోనే హామీ ఇచ్చాం. అధికారంలోకి వచ్చాక జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ చేపట్టాం. రాజకీయ అంశాలు జోడించకుండా విచారణ జరపాలని కోరాం. 660 పేజీలతో నివేదికను కమిషన్ నీటిపారుదల శాఖకు ఇచ్చింది. నివేదికను ముగ్గురు అధికారుల కమిటీ– 25 పేజీలతో సంక్షిప్తం చేసింది. 2016లో మేడిగడ్డ ప్రాజెక్టు అగ్రిమెంట్ జరిగింది. 2019లో కాళేశ్వరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2023లో మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయింది. బ్యారేజ్ కుంగుబాటు–పై ఎన్‌డీఎస్‌ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ–) నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ నిర్మాణంలో ఎ÷–లానింగ్, డిజైన్‌లో లోపాలున్నాయని తేలింది. మేడిగడ్డతోపాటు– అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులోనూ ఇదే సమస్య ఉందని కమిటీ– వెల్లడించింది. మూడు బ్యారేజీల్లో నీటి నిల్వకు అవకాశం లేదని తెలిపింది. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవన్న కేసీఆర్ నిర్ణయం నిజాయతీతో కూడింది కాదని జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ– పేర్కొంది. అక్కడ తగినంత నీరు ఉందని అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి చెప్పారు. 70శాతం నికర నీటి లభ్యత ఆధారంగా హైడ్రాలజీ క్లియరెన్స్ ఇచ్చినట్లు– కేంద్రం లేఖ రాసింది. కేంద్రం నిర్ణయాన్ని కాదని నీటి లభ్యత లేదని గత ప్రభుత్వం లేఖ రాసింది. ఆ లేఖ వెనుక దురుద్దేశాలు ఉన్నాయని అర్థం అవుతోంది. కేసీఆర్ వేసిన నిపుణుల కమిటీ– మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని చెప్పింది. ప్రాణహిత మీద బ్యారేజ్ కట్టొచ్చని సూచించింది. నిపుణుల కమిటీ– నివేదికను పక్కనపెట్టి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పణంగా పెట్టి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని నిర్ణయించారు. ప్రాజెక్టుపై అప్పటి క్యాబినెట్ భేటీ–లో చర్చించలేదు. సీఎం నోటిమాట మేరకు కాంట్రాక్టులు ఇచ్చారు. ప్రజాధనం కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు విలువలను రివైజ్ చేశారు. మేడిగడ్డ నిర్మాణంపై అప్పటి నీటిపారుదల మంత్రి నిర్ణయం చట్టబద్ధం కాదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోను క్యాబినెట్ సమావేశంలో పెట్టలేదు. ఇంతపెద్ద ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం అవసరం.. తప్పనిసరి కూడా. క్యాబినెట్ ఆమోదం లేకుండా ప్రాజెక్టు నిర్మాణం చేయకూడదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోలు 230, 231, నిర్మాణ అనుమతులు చట్ట వ్యతిరేకం. కాళేశ్వరం రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ అన్నింటికీ కేసీఆర్ వ్యక్తిగతంగా బాధ్యుడని కమిటీ– పేర్కొంది' అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్



మొదటిపేజీ తరువాయి..


200కి పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియాగా మారుతోందన్నారు. 2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్ ను, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాను. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం... ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీ, ఇన్నొవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు– చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్ ఉంది, లీడర్‌షిప్ ఉంది, విజన్ ఉంది, మంచి పాలసీ ఉంది, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని అన్నారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీ–కాలలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణం. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారత దేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన–అభివృద్ధి సముదాయంగా నిలిచింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయో–టె–క్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టు–కు చేరుకున్నాం. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్‌ఛేంజర్ గా నిలిచిపోతుందని అన్నారు.



## కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్

మొదటిపేజీ తరువాయి..

జరుగుతున్న కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదికను పవర్ పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు. అదే సమయంలో ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించినదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్టులో చోటు– చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దాదాపు 15 నెలలపాటు ఈ కమిషన్ విచారణ జరిపింది. చివరకు జులై 31వ తేదీన



జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు– చేసింది. ఈ కమిటీ– ఆదివారం సమావేశమై.. చర్చించింది. ఈ కమిటీ– అందించిన నివేదికపై తెలంగాణ సచివాలయంలో సోమవారం జరిగిన కేబినెట్ భేటీ–లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అదీకాక లక్షల కోట్ల రూపాయిలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసింది. ఇంకా చెప్పాలంటే.. ఈ ప్రాజెక్ట్‌కు కర్మ, కర్త, క్రియ అంతా కేసీఆర్ అని చెప్పకనే చెప్పింది. ఇదిఅవుంటే కేసీఆర్ యాగం చేయనున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్‌కు గువ్వల బాలరాజు రాజీనామా

మొదటిపేజీ తరువాయి..



చేస్తున్నట్లు– ప్రకటించారు. ఈ నిర్ణయం సులభం కాదని, ముఖ్యంగా ఐక్యత అవసరమైన ఈ సమయంలో బాధతో తీసుకున్న నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. మన నాయకత్వంలో నేర్చుకున్నాను, ఎదిగాను, సేవ చేసాను. పార్టీ ద్వారా లభించిన గుర్తింపు, గౌరవాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటానని గువ్వల తెలిపారు. అలాగే, నా మిషన్ మాత్రం కొనసాగుతుంది - చివరి వరుసలో ఉన్న వ్యక్తిని నిలబెట్టడం నా లక్ష్యం అని స్పష్టం చేశారు. గువ్వల బలరాజు తన రాజీనామా వెనుక ఎటు–వంటి నిందలు లేవని, కేవలం గౌరవం , కృతజ్ఞతతోనే పార్టీకి వీడ్కోలు చెబుతున్నానని చెప్పారు. 'ఇది బాధతో కూడిన రాజీనామా – కానీ పార్టీ పట్ల నా గౌరవం మారదఅని తుది వాక్యంలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. ఈనెల 9న గువ్వల బాలరాజు బీజేపీలో చేరనున్నారు.

## మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

మొదటిపేజీ తరువాయి..

ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి భారత్ భారీగా చమురు కొనుగోలు చేస్తోందని, ఆ చమురును మళ్లీ విక్రయిస్తోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో చమురు విక్రయించి భారత్ లాభం గడిస్తోందంటూ ఆక్షేపించారు. భారత్ పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేయడం వల్ల రష్యాకు భారీగా ఆర్థిక వనరులు చేకూరుతున్నాయని, అందుకే ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపడం లేదని విమర్శించారు. ఈ మేరకు ఆయన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. 'రష్యాతో యుద్ధం వల్ల ఉక్రెయిన్‌లో ఎంత మంది ప్రాణాలు కోల్పోతున్నారో వాళ్లకు అవసరం లేదు. అందుకే భారత్‌పై సుంకాలను మరింత పెంచబోతున్నామని ట్రంప్ పేర్కొన్నారు.

## రూ.7.08లక్షల కోట్ల జీఎస్టీ పన్ను ఎగవేత

మొదటిపేజీ తరువాయి..

పంకజ్ చౌదరి లోక్‌సభలో వివరాలను వెల్లడించారు. డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే రూ.2.23 లక్షలకోట్లకుపైగా జీఎస్టీ ఎగవేతను సీజీఎస్టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారని, 2025 ఆర్థిక సంవత్సరంలో 30,056 జీఎస్టీ ఎగవేత కేసులను గుర్తించినట్లు- ప్రభుత్వం లోక్‌సభకు తెలిపింది. ఇందులో సగానికిపైగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు సంబంధించినవే ఉన్నాయని పేర్కొంది.

## కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు– తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు– కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు. జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టు–కొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. నిపుణుల కమిటీ– సూచనలకు కాకుండా సొంత నిర్ణయంతోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేయిస్తామని



మేనిఫెస్టోలో చెప్పామని, కమిషన్ చైర్మన్‌గా వ్యవహరించిన పీసీ ఘోష్ నిబద్ధత ఉన్న వ్యక్తి అని రేవంత్ చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు సహా అనేక మందిని ఘోష్ విచారించారని, 16 నెలల విచారణ తరువాత 665 పేజీల నివేదిక ఇచ్చారని సీఎం తెలిపారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని..అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిపోయిందని సీఎం విమర్శించారు. వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్లను ప్రారంభించారని, రీడిజైనింగ్ పేరుతో కేసీఆర్ డిజైన్లను మార్చారని ఆరోపించారు. ప్రాజెక్ట్ నిర్మించిన మూడేళ్ల లోపే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని సీఎం గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్లలో కూడా లోపాలున్నాయని రిపోర్ట్ ఇచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, త్వరలోనే అసెంబ్లీకి నివేదికను రిపోర్ట్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని పార్టీల సూచనలు, అభిప్రాయాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందరి ఆమోదం మేరకు ఏం చేయాలో నిర్ణయిస్తామని రేవంత్ చెప్పారు. ప్రజాప్రతినిధులకు కమిషన్ నివేదిక ఇస్తామని, అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పొచ్చని సీఎం రేవంత్ వెల్లడించారు. ఎవరి పైనా వ్యక్తిగత ద్వేషంతో నిర్ణయాలు తీసుకోవడం లేదని, కమిషన్ రిపోర్ట్‌పై ఎవరు ఏ రకంగా మాట్లాడతారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## శ్రీకృష్ణుడే తొలి మధ్యవర్తిత్వ రాయబారి

### యూపీ కేసులో సుప్రీం ఆసక్తికర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఆగస్ట్4(సాక్ష్యం): ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, శ్రీ బాంకే బిహారీ టెంపుల్ ట్రస్ట్ వివాదంలో సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. శ్రీకృష్ణుడే మొదటి రాయబారి అని, మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాలంటూ ఇరు పక్షాలకు సూచించింది. ఇందుకోసం ఓ కమిటీని ప్రతిపాదించింది. ఆలయ నిధుల నుంచి రూ.500 కోట్లతో కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ప్రతిపాదిస్తూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. దీనిని సవాల్ చేస్తూ కొందరు వ్యక్తులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ విచారణ సందర్భంగా శ్రీకృష్ణుడి రాయబారం గురించి సర్వోన్నత న్యాయస్థానం ప్రస్తావించింది. ఆర్డినెన్స్‌ను ఆమోదించడంలో తొందర ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. దీని రాజ్యాంగ బద్ధతను పరిశీలించాలని అలహాబాద్ హైకోర్టును ఆదేశించింది.

## కాళేశ్వరం అప్పులపై వడ్డీ తగ్గింపుపై ఆలోచిస్తున్నాం

### ప్రాజెక్టు పూర్తి చేస్తే పరిశీలిస్తామన్న కేంద్రం
### లోక్‌సభలో ఎంపి చామల ప్రశ్నకు సమాధానం

న్యూఢిల్లీ,ఆగస్ట్4(సాక్ష్యం): కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే అప్పులపై వడ్డీ తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రుణాల చెల్లింపు, రీ షెడ్యూల్ మార్పు చేస్తే ఆర్బీఐ నిబంధనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు ఖాతా స్టాండర్డ్ నుంచి సబ్ స్టాండర్డ్‌కు డౌన్ గ్రేడ్ అవుతుందని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు లోక్‌సభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయి. ప్రాజెక్టు స్పెషల్ పర్పస్ వెహికల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ రుణాలు ఇచ్చాయి. పీఎఫ్‌సీ, ఆర్‌ఈసీ లాంటి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు.. వివిధ మార్గాల్లో నిధులను సేకరిస్తాయి. వాటికయ్యే ఖర్చుల ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తారు. ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్‌ఈసీ పొడిగించింది. ప్రాజెక్టు పూర్తయిన తర్వాతే రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపును పరిశీలిస్తాం అని కేంద్ర ఆర్థికశాఖ పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు రుణాల రిస్ట్రక్చర్‌కు తెలంగాణ ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయని కేంద్రమంత్రి పంకజ్ చౌదరి గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యే సమయాన్ని ఇప్పటికే డిసెంబర్ 2024కు ఆర్‌ఈసీ పొడిగించిందని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రుణాలపై వడ్డీ రేట్ల తగ్గింపు పరిశీలిస్తామని చెప్పుకొచ్చారు.

## కేవలం బీసీలకే 42శాతం రిజర్వేషన్లు

### 10శాతం ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం
### తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు

హైదరాబాద్,ఆగస్ట్4(సాక్ష్యం): కేవలం బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఇందులో ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించబోమని అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే దిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బీసీలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం. ముస్లింలకు 10 శాతం ఇస్తే.. 10 శాతం బీసీలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌ను బీసీలు నమ్మరని అన్నారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు ఇచ్చే కుట్రలను అడ్డుకుంటామని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదని రామచందర్‌రావు అన్నారు. ముస్లింలకు 10 శాతం ఇస్తే, పదిశాతం బిసిలకు అన్యాయం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పాత రిజర్వేషన్లే కొనసాగించాలనేది ఉద్దేశం అని రామచందర్ రావు పేర్కొన్నారు.

## నల్లగొండలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

**ఇందిరాభవన్‌గా నామకరణం**
**ఫోన్ చేసి అభినందించిన సిఎం**
**జాగృతి కవిత ఎవరో తెలియదు**
**కవిత బీసీ రిజర్వేషన్ల ధర్నా ఓ జోక్**
**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య**

నల్లగొండ,ఆగస్ట్4(సాక్ష్యం): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎవరో తనకు తెలియదు అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత బీసీ ధర్నా జోక్ అని ఎద్దేవా చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కొట్లాడుతాం అని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం చేస్తా అని కవిత తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. 'క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశాం. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో మొదటి ఏడాది నేను బాధపడ్డాను. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుంటే ఆనందంగా ఉంది. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమానమే. నల్లగొండ జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్ట్‌లను ఏడాదిలో పూర్తి చేస్తాం' అని మంత్రి చెప్పారు. కేబినెట్‌లో జరగబోయే చర్చపై నేను ముందుగా మాట్లాడను. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ నిందితులు జైలుకు వెళ్తారు. నా ఫోన్ ట్యాప్ కాలేదు. ఎపి తలపెట్టిన బనకచర్ల కట్టనివ్వం. కాళేశ్వరం నివేదికపై కేబినెట్‌లో సమగ్రంగా చర్చిస్తాం. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని అందరికీ తెలుసు, ఇప్పటికే కొందరిపై చర్యలు తీసుకున్నాం. కవిత ఎవరో నాకు తెలియదు. కవిత బీసీ ధర్నా జోక్. బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కొట్లాడుతాం. ఆర్డినెన్సును సాధిస్తాం. నారా లోకేష్‌కు రాజకీయ అవగాహన లేదు. భనకచర్లపై అవసరమైతే కేంద్రంపై కొట్లాడుతాం. బనకచర్ల నిర్మాణాన్ని అడ్డుకుంటాం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు నల్లగొండ జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. ఆపై యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డికి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదుపాయాలను, భూమి పూజకు సంబంధించిన వివరాలను సీఎంకు మంత్రి వివరించారు. స్కూల్ నిర్మాణ పనులకు భూమి పూజ, క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కందూరు జైవీర్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డికి ఫోన్ చేయగా.. స్పీకర్ ఆన్ చేసి మాట్లాడారు. మీరు మరలా సీఎం కావాలని ప్రత్యేక పూజలు చేశా అని సీఎంకు మంత్రి తెలిపారు. అందుకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. ఆపై మిగతా ఎమ్మెల్యేలతో సీఎం మాట్లాడారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. నల్గొండలో 22 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రే–టె–డ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను నిర్మిస్తున్నారు. తెలంగాణ విద్యా రంగంలో యంగ్ ఇండియా ఇంటిగ్రే–టె–డ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా విప్లవాత్మక మార్పు ప్రారంభం కానుంది. పేద ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని, తెలంగాణ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ–పడాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు– మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డిజిటల్ లైబ్రరీలు, స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు ఇక్కడ ఉంటాయని చెప్పారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే చారిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని మంత్రి పేర్కొన్నారు.

## తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తుంటే.. మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటం రైతులకు కాస్త ఊరటనిచ్చు అశంమని చెప్పవచ్చు. రంగారెడ్డి, వికారదాబాద్, నల్గొండ జిల్లాల్లో కొన్ని ఏరియాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, మంచిర్యాలు, మెదక్, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, జిల్లాలలో తదుపరి 2–3 గంటల్లో తేలికపాటి ముంచేసింది. కుండపోత అనే పదం కూడా తక్కువే అన్నట్లుగా కురిసిన వానకు నగరంలో ఎక్కడ చూసినా నీళ్లతో వాగులు, చెరువులను తలపించాయి. రోడ్లన్నీ నదులను గుర్తు చేశాయి. సుమారు గంటకు పైగా వర్షం కురుస్తూనే ఉంది. పలు ప్రాంతాల్లోమోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఇవాళ కురిసిన వర్షంలో సిటీలోనే సంపన్న ఏరియాగా పేరున్న జూబ్లీహిల్స్ లో అత్యధిక వర్షపాతం నమోదైంది. జడివాన కురిసినట్లుగా వర్షం దంచికొట్టడంతో జూబ్లీహిల్స్ లో 7.4 –ప వర్షపాతం నమోదైనట్లు– వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటలోగా ఇంత వర్షపాతం నమోదవ్వడం చాలా కాలం తర్వాత నగర వాసులు చూస్తున్నారు. జూబ్లీహిల్స్ తర్వాత మెహిదీపట్నంలో 5.3 –ప వర్షం కురిసింది. ఆ తర్వాత శ్రీనగర్ కాలనీ లో 5 సెంటీ–మీటర్ల వాన నమోదైంది. ఆ తర్వాత వర్షపాతం వరుసగా బంజారాహిల్స్ 4.6, యూసఫ్ గూడా 3.9 , ఖైరతాబాద్ 3.6 , మైత్రివనం 3.4, కూకట్ పల్లి3, మెహిదీపట్నం 3 సెంటీ–మీటర్ల వర్షపాతం నమోందైంది.



వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. గాలి వేగం గరిష్టంగా గంటకు 40 కి.మీ కంటే తక్కువ (గాలులలో) ఉండగా.. తేలికపాటి ఉరుములతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం వుందని తెలిపారు. మరోవైపు హైదరాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, జిల్లాలలో తదుపరి 2–3 గంటల్లో మోస్తరు వర్షం వచ్చే అవకాశం వుంది.

హైదరాబాద్ లో వాన బీభత్సం సృష్టించింది. సోమవారం మధ్యాహ్నం మొదలైన వాన నాన్ స్టాప్ గా కురుస్తూ నగరాన్ని



మరోవైపు రాజేంద్రనగర్, కాప్రా, చర్లపల్లి, గాంధీభవన్, అత్తాపూర్, ఫలక్నామా, మల్కాజిగిరి, మూసాపేట్, ఏఎస్ రావు నగర్, మాదాపూర్, మల్లపల్లి, గోషామహల్, ఆనంద్ బాగ్ ఏరియాల్లో 2 –ప వర్షం కురిసినట్లు– వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇక భారీ వర్షం కారణంగా నగరవాసులు బయటికి రావద్దని సిటీ– ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా అధికారులు సూచించారు. నాలాలు పొంగుతుండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జాం అవుతున్న కారణంగా.. రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ లో ఇరుక్కుంటారని హెచ్చరించారు. వాన నిలిచే వరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో ఎన్నడూ లేనంత వాన కురుస్తోంది. దీంతో నగరంలో వీధులన్నీ జలమయం అయ్యాయి. భారీ వరద కారణంగారోడ్లు వాగులు, నదులను తలపిస్తున్నాయి. నాలాలు పొంగుతున్నాయి. పట్టగలే సాయంత్రం అయినట్లుగా మారిపోయింది పరిస్థితి. దీంతో పోలీసులు వాహనదారులకు, హైదరాబాదీలకు సూచనలు చేశారు. అదే విధంగా ఆఫీసుల్లో ఉన్న వాళ్లు వర్షం నిలిచే వరకు బయల్దేరవద్దని హెచ్చరించారు. భారీగా వరద పారుతుండటంతో రోడ్లపైన వాహనాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భారీగా ట్రాఫిక్ జాం అయ్యే అవకాశం ఉండటంతో వర్షం కాస్త రిలీఫ్ ఇచ్చిన తర్వాతే బయలు దేరాలని సూచించారు పోలీసులు. సిటీ– మొత్తానికి ఉరుములు, మెరుపులు, పిడుగులు పడే చాన్స్ ఉందని.. ఎక్కడ ఉన్నవాళ్లు అక్కడే ఉండాలని సూచించారు. నగరవాసులు ఏదైనా ప్రదామానికి గురైతే 100 కు డయల్ చేయాలని సూచించారు.

## బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

ఈ నిరాహార దీక్షకు కోర్టు అనుమతి నిరాకరించిందని చెప్పారు. దీంతో తాను చేపట్టిన ఈ దీక్షను విరమిస్తున్నట్లు– తెలిపారు. కోర్టులను ధిక్కరించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. కోర్టుల పట్ల




తనకు గౌరవం ఉందన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పులు ఎత్తి చూపుతూ.. బీసీల తరపున పోరాటం చేస్తున్నామని చెప్పారు. మేము ఒక్క అడుగు వెనక్కి వేస్తే.. 10 అడుగులు ముందుకు వేస్తామని కవిత చెప్పారు. కోర్టు తీర్పును గౌరవించి ఈ దీక్షను ఇంతటితో ముగిస్తున్నామన్నారు. ఈ పోరాటం ఆగదని.. అనేక రూపాల్లో చేస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ధర్నాలతో సాధించేది ఏం లేదన్నారు. మీరు రాష్ట్రపతి వద్దకు వెళ్లండటూ తెలంగాణ ప్రభుత్వంలోని పెద్దలకు ఆమె సూచించారు. అంతకుముందు ఆమె ఇందిరాపార్క్ వద్ద దీక్షకు దిగారు. తెలంగాణ జాగృతి ఈరోజు చేసే పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీఆర్ అంబేద్కర్, ఫులే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు ఆమె నివాళి అర్పించారు. కార్యక్రమానికి పెద్దఎత్తున కార్యకర్తలు, తెలంగాణ జాగృతి శ్రేణులు తరలివచ్చి ఆమెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారంలో వాటా కావాలి, ఆర్థిక అవకాశాలు రావాలి. సమాజంలో సగ భాగం బీసీలు ఉన్నారు. వాళ్లకు రాజకీయంగా సమ ప్రాధాన్యం దక్కాలనే ఉక్కు సంకల్పంతో ఈ దీక్ష చేపట్టాం. కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్లు బీసీలకు న్యాయం చేయాలని గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడుతున్నాం. అందరి ఆకాంక్ష ఒకటే.. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం భాజపా మీద నెపం పెట్టి తప్పించు కోవాలని చూస్తోంది. బీసీ బిల్లుపై భాజపా లేవనెత్తిన అనుమానాలను సీఎం నివృత్తి చేయాలి. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వాలి. ముస్లింలను మినహాయించి బీసీలకే 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పాలి. అప్పుడు భాజపా ఎందుకు ఒప్పుకోదో మేమూ చూస్తాం. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్‌కు ప్రత్యేకంగా పార్లమెంటులో బిల్లు పెట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇందుకు కృషి చేయాలని కవిత అన్నారు.

## సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం

మొదటిపేజీ తరువాయి..

తీసుకొచ్చి బాధితులు ఫిర్యాదు చేస్తున్నారు. నల్గొండకు చెందిన దంపతుల నుంచి ఫెర్టిలిటీ నిర్వాహకురాలు నమ్రత రూ.44 లక్షలు కాజేసింది. బాధితుల ఫిర్యాదు మేరకు నమ్రత, సదానందం, చెన్నారావు, అర్చన, సురేఖపై కేసు నమోదైంది. హైదరాబాద్‌కు చెందిన బాధితురాలి ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదైంది. సరోగసి చేస్తామని బాధితురాలికి నమ్రత హార్మోన్ ఇంజక్షన్‌లు ఇచ్చింది. కొన్ని రోజుల తర్వాత కల్యాణి గ్యాంగ్ విశాఖకు పిలిచి స్పెర్మ్ తీసుకొని పంపింది. ఈ వ్యవహారంలో సరోగసి పేరుతో రూ.18 లక్షలు కాజేశారు. ఈ ఘటనకు సంబంధించి నమ్రత, డా.విద్యులత, కల్యాణి, శేషగిరి, శ్రీనివాసరెడ్డిపై కేసు నమోదైంది. ఎన్నారైలను కూడా నమ్రత గ్యాంగ్ మోసం చేసినట్లు– ఫిర్యాదు అందింది. బాధితుల నుంచి రూ.25 లక్షలు కాజేశారు. దీంతో నమ్రతపై పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌కు చెందిన బాధితుల నుంచి ఈ గ్యాంగ్ రూ.50 లక్షలు కాజేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు నమ్రత, చెన్నారావు, సురేఖపై కేసు నమోదు చేశారు.



**CHANGE OF NAME**

I, SREEKAVYA LEKHA, SIRIPU RAPU, D/o. SMS DUTT, PNB 3p Bowrumpet 43 hence forth is known as SIRIPURAPU RAJA RAJESWARI.

## జార్ఖండ్ మాజీ సీఎం శిబూ సోరెన్ కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

మృతి చెందారు. బసంత్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. సంతాల్ కమ్యూనిటీ–కి చెందిన శిబు సోరెన్... వామపక్ష నేత ఏకే రాయ్, కుర్మి మహతో బినోద్ బిహారీ మహతోతో కలిసి 1972లో ఝార్ఖండ్ ముక్తి మోర్చాను ఏర్పాటు– చేశారు. తర్వాత ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన పోరాటంలో కీలక నేతగా ఎదిగారు. ఆ పోరాట ఫలితంగా 2000లో ఝార్ఖండ్ రాష్ట్రంగా ఏర్పడింది. 2005లో ఆయన తొలిసారి సీఎం అయ్యారు. ఆయన మూడు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ.. ఒక్కసారి కూడా పూర్తికాలం పదవిని నిర్వహించలేక పోయారు. 2004లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించినా.. అక్కడా అదే పరిస్థితి. 1974 నాటి కేసు కారణంగా రాజీనామా చేయాల్సి వచ్చింది. తన మాజీ కార్యదర్శి హత్య కేసులో దోషిగా తేలడంతో మరోసారి కేంద్రమంత్రి పదవిని కోల్పోయారు. ఒక హత్యకేసులో కేంద్రమంత్రి దోషిగా తేలడం అదే తొలిసారి. అయితే దిల్లీ హైకోర్టు తర్వాత ఆయన్ను నిర్దోషిగా తేల్చింది. శిబూ సోరెన్‌కు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. ఆయన ఎనిమిది సార్లు లోక్‌సభ, రెండు సార్లు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలియజేశారు. శిబూసోరెన్‌జీ అట్టడుగు స్థాయి నుంచి ప్రజాజీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగారు.



ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. గిరిజనులు, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం కోసం కృషి చేశారు. ఆయన మరణం బాధాకరం. ఇప్పుడు ఆయన కుటు–ంబం, అభిమానుల గురించే నా ఆలోచనంతా. ఇప్పటికే హేమంత్ సోరెన్‌జీతో మాట్లాడాను. ఓం శాంతి అని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.. శిబూ సోరెన్ ఈరోజు ఉదయం 8:56 గంటలకు మరణించినట్లు– ప్రకటించారు. మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్న సోరెన్‌కు నెలన్నర క్రితం స్ట్రోక్ వచ్చింది. ఆయన దాదాపు నెల రోజులుగా లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లో ఉన్నారు. వైద్యుల బృందం ఐసీయూలో నిరంతరం ఆయన్ని పర్యవేక్షించింది. కానీ చివరికి ఆయన్ని కాపాడలేకపోయారు.

## సరిహద్దుల్లో చైనా ఆక్రమణలు

మొదటిపేజీ తరువాయి..

ఏజీ మసీహ్‌ల బెంచ్ రాహుల్‌ని సీరియస్‌గా ప్రశ్నించింది. 2,000 చదరపు కిలోమీటర్ల భూమిని చైనా తీసుకుందని మీరు ఎలా తెలుసుకున్నారని ప్రశ్నించింది? మీరు నిజమైన భారతీయులైతే అలా మాట్లాడరు కాదా అని జస్టిస్ దత్తా అడిగారు. మీరు అక్కడ ఉన్నారని, మీ దగ్గర ఏమైనా నమ్మదగిన ఆధారాలు ఉన్నాయా అని అడిగింది. రాహుల్ తరపున సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ వాదించారు. రాహుల్ అలాంటి మాటలు చెప్పకపోతే, ఆయన ప్రతిపక్ష నాయకుడిగా ఎలా ఉంటారని సింఘ్వీ అన్నారు. దీనికి జస్టిస్ దత్తా మరి ఇలాంటివి పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడటం లేదన్నారు. అయినా, ఈ కేసును కొట్టివేయాలన్న రాహుల్ విజ్ఞప్తిపై కోర్టు నోటీసు జారీ చేసింది. ఈ కేసు కొనసాగనుందని చెప్పింది. సింఘ్వీ, ఈ కేసులో కొన్ని తప్పులు జరిగాయని చెప్పారు. పోలీసులు రాహుల్‌కి ముందస్తు విచారణ అవకాశం ఇవ్వకుండానే కేసు నమోదు చేశారని వాదించారు. గతంలో, మే నెలలో అలహాబాద్ హైకోర్టు కూడా రాహుల్ పిటిషన్‌ను తిరస్కరించింది. లక్నోలో ప్రత్యేక కోర్టు రాహుల్‌కు ఫిబ్రవరిలో సమన్స్ జారీ చేసి, ఆయనపై విచారణకు ఆదేశించింది.



హైకోర్టు జడ్జి సుభాష్.. స్వేచ్ఛగా మాట్లాడే హక్కు అంటే సైన్యాన్ని అవమానించేలా మాట్లాడే హక్కు కాదని పేర్కొన్నారు. ఈ కేసు మొదట 2022 డిసెంబర్‌లో ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో బయటకొచ్చింది. రాహుల్ గాంధీ సైన్యం గురించి అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని ఆయన ఆరోపించారు. రాహుల్ మాత్రం ఈ ఆరోపణలు రాజకీయంగా ప్రేరేపితమని చెప్పారు. రాహుల్ ఈ విషయాన్ని పలుమార్లు పునరావృతం చేశారు. 2023 జనవరిలో జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో కూడా, చైనా మన భూమిని ఆక్రమించిందన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని ఖండించింది.

**ఫార్మ్ నం. URC-2**

**చాప్టర్ XXI పార్ట్ I కింద నమోదు గురించి నోటీసు తెలియజేసే ప్రకటన (కంపెనీల చట్టం, 2013, 374 (b) సెక్షన్ ఆర్‌లో, మరియు కంపెనీలు (నమోదు అధీకృతులైనది) నియమాలు, 2014 రూల్ 4(1) ప్రకారం)**

కంపెనీల చట్టం, 2013 సెక్షన్ 366(2) ప్రకారం, ఈ ప్రకటన ప్రచురణ నుండి అయిదు రోజుల తరువాత కానీ ముప్పై రోజుల గడువు ముగియకముందు, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA), ప్లాట్ నం. 6, 7, 8, సెక్టార్ 5, IMTmanesap, జిల్లా గుజరాస్ (హర్యానా), పిన్‌కోడ్–122050 వద్ద రిజిస్ట్రార్ కనుచూపులకు దరఖాస్తు చేయుబడుతుంది. అంటే **M/s. DR. VARMA'S LABS** అనే భాగస్వామ్య సంస్థను షేర్ల ద్వారా సరిహద్దుగా పరిమితం చేసిన కంపెనీగా చాప్టర్ XXI, పార్ట్ I కింద నమోదు చేయవలనున్నారు.

**1.** ఆ కంపెనీ ప్రధాన ఉద్దేశ్యాలు కొన్ని ఈ విధంగా ప్రతిపాదించడం అయినది:–
ఓషధ ఉత్పత్తుల తయారీ, వాణిజ్యం మరియు ఇతర వైద్య పరికరాల పరిశ్రమలో కార్యకలాపాలు నిర్వహించుట.

**2.** ప్రతిపరిపాలనా ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ప్రతిని H.No. 5-35/205/B, శక్తిపురం, మనికాంత వెయిట్ బ్రిడ్జ్ సమీపం, IDA కుకట్‌పల్లి, మెదక్, తెలంగాణ, భారతదేశంలోని కార్యాలయంలో పరిశీలించవచ్చు.

**3.** ఈ దరఖాస్తుకు వ్యతిరేకంగా ఎవరైనా వాక్యపూర్వకంగా తమ అభ్యంతరాన్ని రిజిస్ట్రార్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్, IICA, ప్లాట్ నం. 6, 7, 8, సెక్టార్ 5, IMTmanesap, జిల్లా గుజరాస్ (హర్యానా), పిన్‌కోడ్–122050 వద్ద ఇరవై ఒక రోజుల లోగా (ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి) తెలపవచ్చు; ఒక ప్రతిని కంపెనీచే రిజిస్టర్డ్ ఆఫీసుకూ పంపించవలెను.

**తేదీ: 2025 ఆగస్టు 05**

అరచేతుల్లో:
వెంకట సత్య వర్మ నిదాదవోలు, పార్టనర్
గిరిజా నిదాదవోలు, పార్టనర్

**జెనెక్స్ లాబొరేటరీస్ లిమిటెడ్**
CIN: L24230TG1990PLC011168
నమోదిత కార్యాలయం చిరునామా: సర్వే నెం.133, IDA బొల్లారం, జిన్నారం మండలం, మెదక్ - 502 325, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, ఇండియా

**బోర్డు సమావేశం నోటీసు**

సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 47కు అనుగుణంగా, కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం గురువారం, ఆగస్టు 14, 2025న సా॥ 04:00 గం॥లకు కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయం "ఆకాష్ గంగ', 4వ అంతస్తు, ప్లాట్ నెం.144, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ - 500 073, తెలంగాణ రాష్ట్రం, ఇండియా వద్ద నిర్వహించబడుతుందని, అంతర్లీనంగా చట్టబద్ధమైన ఆడిటర్ల పరిమిత సమీక్ష నివేదికతో పాటు జూన్ 30, 2025తో ముగిసిన త్రైమాసిక ముగింపు కాలానికి ఆడిట్ చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఫైనాన్షియల్ రిజల్ట్స్ ఫలితాల ఆమోదం నిమిత్తం నోటీసు ఇవ్వబడింది.
పేర్కొన్న నోటీసు కంపెనీ వెబ్‌సైట్ http://www.gennexlab.comలో మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ BSE లిమిటెడ్ (www.bseindia.com) లో కూడా అందుబాటులో ఉంది.

స్థలం: హైదరాబాద్
తేది: 28/07/2025

జెనెక్స్ లాబొరేటరీస్ లిమిటెడ్ కోసం
సం/- దినేష్ కుమార్ కేజ్రీవాల్, కంపెనీ సెక్రెటరీ

**ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్**
CIN: L15432TG1990PLC032731
నమోదిత కార్యాలయం చిరునామా: "ఆకాష్ గంగ", ప్లాట్ నెం.144, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ - 500 073, తెలంగాణ రాష్ట్రం, ఇండియా

**బోర్డు సమావేశం నోటీసు**

సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 47కు అనుగుణంగా, కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం బుధవారం, ఆగస్టు 13, 2025న మ॥ 02:00 గం॥లకు కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయం "ఆకాష్ గంగ', నాల్గవ అంతస్తు, ప్లాట్ నెం.144, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ - 500 073, తెలంగాణ రాష్ట్రం, ఇండియా వద్ద నిర్వహించబడుతుందని, అంతర్లీనంగా చట్టబద్ధమైన ఆడిటర్ల పరిమిత సమీక్ష నివేదికతో పాటు జూన్ 30, 2025తో ముగిసిన త్రైమాసిక ముగింపు కాలానికి ఆడిట్ చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఫైనాన్షియల్ రిజల్ట్స్ ఫలితాల ఆమోదం నిమిత్తం నోటీసు ఇవ్వబడింది.
పేర్కొన్న నోటీసు కంపెనీ వెబ్‌సైట్ http://www.prudentialsugar.comలో మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ BSE లిమిటెడ్ (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ లిమిటెడ్ వెబ్‌సైట్ (www.nseindia.com)లో కూడా అందుబాటులో ఉంది.

స్థలం: హైదరాబాద్
తేది: 04/08/2025

ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్ కోసం
సం/- వినోద్ బైద్, ఛైర్మన్ & డైరెక్టర్

## సంగారెడ్డి తారా ప్రభుత్వలో కళాశాల క్యారియర్

సాక్ష్యం న్యూస్ సదాశివపేట:
సంగారెడ్డి తార ప్రభుత్వం కళాశాలలోగైడెన్స్ సెల్, టి .ఎస్ .కె. సి. గణిత శాస్త్ర మరియు ఆంగ్ల భాష విభాగాల ఆధ్వర్యంలో ఫైనల్ ఇయర్





డిగ్రీ విద్యార్థుల కోసం ఐ సి ఈ టి ఎం.బీ.ఏ. ఒరియెంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రమేష్ తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఆర్.కరుణ విద్యార్థులకు ఐ సి ఈ టి పరీక్షకు సిద్ధమయ్యే విధానాన్ని వివరించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.రమేశ్ డిగ్రీ అనంతరంలో ఉన్న వివిధ అవకాశాలు, పరీక్షలు, వాటి సన్నాహకాలపై స్పష్టతతో అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపాల్ డా. జగదీశ్వర్ విద్యార్థుల్లో అంకితభావం మరియు శ్రమించడం వలన ఎలా ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చో తెలిపారు.ప్రధాన వక్తగా పాల్గొన్న టి ఐ ఎం ఈ సంస్థకు చెందిన శ్రీ హుస్సేన్ గారు మేనేజ్‌మెంట్ ప్రవేశ పరీక్షల నిర్మాణం, పరీక్షలో వచ్చే అంశాలు మరియు వాటికి అవసరమైన సిద్ధతపై వివరించారు. ఈ కార్యక్రమాన్ని .టైం. ఇన్స్టిట్యూట్‌కు చెందిన శ్రీ ఇబ్రాహీం సమన్వయం చేశారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ డా. రత్న ప్రభాకర్, డా. సుచిత్ర సింగ్, డా. సుజాత్ (బి బి ఏ ఫ్యాకల్టీ) మరియు డిగ్రీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగ చేశారు.

## దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ (ఏ.జి.ఎం) గా సత్య ప్రకాష్

సికింద్రాబాద్, ఆగస్టు 4 (సాక్ష్యం)
ఐ.ఆర్.ఎస్.ఈ ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఇంజనీర్స్ (ఐ.ఆర్.ఎస్.ఈ) కు చెందిన సత్య ప్రకాష్ సోమవారం దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ (ఏ.జి.ఎం.) గా సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవికి పూర్వం, వారు దక్షిణ మధ్య రైల్వేలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (కన్స్ట్రక్షన్)గా పనిచేశారు. వీరు



ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐ. ఐ. టి ), ఢిల్లీ నుండి సివిల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీని కలిగి ఉన్నారు.
సత్య ప్రకాష్ భారతీయ రైల్వేలలో వారి 35 సంవత్సరాల విశిష్ట సేవలో అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించారు. వారు డైరెక్టర్/విజిలెన్స్/రైల్వే బోర్డుబీ ప్రాజెక్ట్ ఇన్‌ఛార్జ్/ఐ.ఆర్.సి.ఓ.ఎన్ /మలేషియా మరియు డైరెక్టర్/ట్రాక్/ఆర్.డి.ఎస్.ఓ మొదలైన పదవులలో బాధ్యతలను నిర్వహించారు. వారు పశ్చిమ రైల్వేలో సురేందర్ నగర్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా తన ఉద్యోగ ప్రస్థానంను ప్రారంభించారు. నార్త్ సెంట్రల్ రైల్వేలో కూడా సేవలందించారు. వారు నిర్వహించిన కొన్ని ఇతర ముఖ్యమైన పదవులలో అలహాబాద్‌లోని సెంట్రల్ ఆర్గనైజేషన్ ఫర్ రైల్వే ఎలక్ట్రిఫికేషన్ (కోర్)కు ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్ గా మరియు పూణే లోని ఇండియన్ రైల్వేస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ (ఇరికెన్)కు డీన్ గా సేవలను అందించారు. సత్య ప్రకాష్గారు సింగపూర్లోని ఐ.ఎన్.ఎస్.ఈ.ఎ.డి మరియు మలేషియాలోని ఐ.సి.ఎల్. ఐ.ఎఫ్ లలో శిక్షణ పొందారు. వారికి అలహాబాద్‌లోని సెంట్రల్ ఆర్గనైజేషన్ ఫర్ రైల్వే ఎలక్ట్రిఫికేషన్‌లో ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నప్పుడు ప్రతిష్టాత్మక రైల్వే మంత్రి అవార్డు లభించింది. సత్య ప్రకాష్ గిర్డర్ వంతెనలపై 'లాంగ్ వెల్డెడ్ రైల్స్' పై మూడు సాంకేతిక పత్రాలను ప్రచురించారు.

## ఓబీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ ఇవ్వాలి: డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్

సికింద్రాబాద్, ఆగస్టు 4 (సాక్ష్యం):
ఓబీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఓబీసీ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి భారీ ఎత్తున బీసీ సంఘాలు తరలివెళ్ళాయి. తరలి వెళ్తున్న బీసీ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా సంఘాలకు చర్లపల్లి రైల్వే స్టేషన్ లో టిపిసిసి జనరల్ సెక్రటరీ డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ వారికి శుభాకాంక్షలు తెలిపారు.



# విద్యతోనే ఉన్నత స్థానాలు సాధించవచ్చు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలి.
రియల్ హీరో లను కాదు రియల్ హీరోలను ఆదర్శంగా తీసుకోవాలి.

కోదాడ ఆగస్టు 4 (సాక్ష్యం )
తమ విద్యార్థి జీవితంలో విద్యార్థులు రియల్ హీరోలైన తల్లిదండ్రులు,



టీచర్లు, దేశ క్షేమం కోసం కృషి చేసే సైనికులు, రైతులను ఆదర్శంగా తీసుకోవాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, సైకాలజిస్ట్ సుధీర్ సంద్ర అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ కాలేజీ లో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ , పేరెంట్స్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మానవ జీవితంలోనే విద్య తోనే ఉన్నత స్థానాలు, మర్యాద, గౌరవం లభిస్తాయన్నారు. విద్యార్థులు ఇంటర్మీడియట్ నుండి 6 సంవత్సరాల పాటు కష్టపడితే వారి జీవిత గమనం సాఫీగా సాగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థులు ఆకర్షణలకు లోను కాకుండా, ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాన్ని సాధించేందుకు కష్టపడాలని కోరారు. తమ పిల్లల బాగు కోసం తల్లిదండ్రులు కష్టపడతారని, వారి కష్టాన్ని గమనించి భవిష్యత్తులో వారికి కష్టాలు లేకుండా పిల్లలు చదువుకోవాలన్నారు. విద్యార్థులు





కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుతున్నప్పుడే వారు మంచి ఫలితాలు సాధిస్తారని, విద్యార్థులు చదువును భారంగా కాకుండా ఇష్టంగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి మాట్లాడుతూ తమ కాలేజీ లో విద్యార్థులకు చదువు పై ఇష్టాన్ని పెంచే విధంగా విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కాలేజీలో నిర్వహించిన పరీక్షలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ జీ. వీ, అకడమిక్ డైరెక్టర్ మైనం రామయ్య, పలువురు అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలి

ఆరు గ్యారంటీలతో ప్రజలకు కాంగ్రెస్ మోసం.. జనహిత పాదయాత్రతో కాంగ్రెస్ కొత్త డ్రామాలు

నారాయణఖేడ్ ఆగస్టు 04(సాక్ష్యం )
నారాయణఖేడ్ మండల్: మహా సంపార్క్ అభియాన్ ద్వారా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు రాథోడ్, పార్టీ మండల అధ్యక్షులు దశరథ్ అన్నారు.నారాయణఖేడ్ మండలంలోని సంజీవనరావుపేట గ్రామంలో సర్పంచ్ ఎంబారి విఠల్ ఏర్పాటు చేసిన ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ... కిసాన్ సమ్మాన్ నిధి కింద దేశంలో 9.7 కోట్ల రైతన్నలకు రూ.20, 500 కోట్లను ప్రధాని మోదీ విడుదల చేశారని తెలిపారు. ఇందులో తెలంగాణాలో 30 లక్షల 80 వేల మందికి పైగా రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు రిలీజ్ అయ్యాయనీ చెప్పారు. రాష్ట్రంలో అమలు చేసే చాలా పథకాలు కేంద్రం ప్రభుత్వం నిధులతోనే అమలు చేస్తున్నారనీ



అన్నారు. ఈ విషయాలను బీజేపీ కార్యకర్తలు ప్రజలకు అర్థం అయ్యేలా వివరించి చెప్పాలని సూచించారు. గత 11 సంవత్సరాలలో మోదీ ప్రభుత్వం రైతుల సంక్షేమం, అగ్రికల్చర్, దాని అనుబంధం రంగాల కోసం ఏకంగా రూ.71 లక్షల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా మత ప్రాతిపదికన రిజర్వేషన్ తెర పైకి తెచ్చి, మన మీద బురద చల్లే కుట్ర చేస్తుందని విమర్శించారు. బీసీ బిడ్డలకు అన్యాయం చేస్తే బీజేపీ ఎప్పుడు చూస్తూ ఊరుకోదని తెలిపారు. ఈ విషయంలో ప్రజలను చైతన్యం చేయాలని చెప్పారు. ఊరులో కాచిరు దగ్గర ఈ చర్చ పెట్టాలనీ విద్యావంతులు, గ్రామ పెద్దలను ఇందులో భాగస్వామ్యం చేయాలని చెప్పారు. కేంద్రం ప్రభుత్వం మహిళలకు, రైతులకు, కార్మికులకు, ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని వర్గాల సంక్షేమం, మేలు కోసం ఆలోచన చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలని ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. లాస్ట్ కు ఇప్పుడు ఏం చేయాలో తెలియక జనహిత పాదయాత్ర అని కొత్త డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు జనాలను మాయ మాటలతో మోసం చేసి పాదయాత్ర చేయడం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటిలను అమలు చేసి ఈ పాదయాత్రలు చేస్తే బాగుంటుందని అన్నారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితి లేదన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు పక్కాగా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ ఎంబారి విఠల్, ప్రధాన కార్యదర్శులు సచిన్, కానికేందర్, కిష్టయ్య, యాదగౌడ్, విష్ణు,విఠల్,లోకేష్ తదితరులు పాల్గొన్నారు..

# క్రీడల వలన మానసిక ఉల్లాసం

– నిజాంబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ ఆగస్టు 4:
క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీర దారుఢ్యానికి దోహదపడతాయని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు. సోమవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్ యందు నిర్వహించిన తెలంగాణ ట్రాన్స్కో, డిస్కమ్స్ ఇంటర్ సర్కిల్ హాకీ టోర్నమెంట్, బ్రిడ్జ్ ఛాంపియన్షిప్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై క్రీడలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ముందుగా క్రీడా పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవడం జరుగుతుందని ప్రతిరోజు కూడా వినియోగదారులతో పని ఒత్తిడికి లోనై ట్రాన్స్ఫార్మర్ ఫీజులు పోవడం, లైన్స్ సరి చేయడం, ప్రకృతివైపరీత్యంసంభవించినప్పుడు విద్యుత్ పునరుద్ధరించడం. వివిధ పనుల్లో ప్రతినిత్యం నిమగ్నమైన మీకు ఇలాంటి క్రీడలతో మానసిక ఉల్లాసానికి ఉత్సాహంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి క్రీడలు ప్రోత్సహిస్తున్నటువంటి మీ చైర్మన్




అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గారికి అభినందనలు. ఇలాంటి క్రీడలు వల్ల ఉద్యోగ మధ్య తత్స సంబంధాలు ఏర్పడతాయని, దీంతో సౌభాతృత్వం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా స్థానిక ఎస్ ఈ ఆపరేషన్ రాపల్లి రవీందర్ వహించారు,
ఎస్ ఈ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల ట్రాన్స్కో డిస్కం హాకీ టోర్నమెంట్ విచ్చేసిన క్రీడాకారులకు స్వాగతం క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ మన ఐక్యత మత్యాన్ని చాటాలని కోరారు. ఈ క్రీడలు రెండు రోజుల పాటు పోలీస్ పరిరక్షణలో జరగనున్నాయి. ఈ సందర్భంగా విద్యుత్ సౌదా జట్టు కెప్టెన్ శ్రీనివాస్ రెడ్డి అసిస్టెంట్స్ అకౌంట్ ఆఫీసర్ సామాజిక సేవా కార్యక్రమంలో కరోనా సమయంలో కార్యక్రమా పాల్గొన్నందుకు అమెరికన్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొద్దున ఎందుకు కమిషనర్ ఆఫ్ పోలీస్ మరియు అతిథులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ఆపరేషన్ కామారెడ్డి శ్రావణ్ కుమార్ ,ఎస్ ఈ ఓఎంసీ పివి రావు, అడిషనల్ డిసిపి కే రామచంద్రరావు, రాష్ట్ర స్పోర్ట్స్ ఆఫీసర్ జగన్నాథ్, డీ ఈ లు ఏ రమేష్, విక్రమ్,




టోర్నమెంట్ ఆర్గనైజింగ్ ఏడి ఈ తోట రాజశేఖర్ ఏ ఏ ఓ గంగారం నాయక్ జే ఏ ఓ సురేష్ కుమార్ ఏ డి ఈ ఆర్ బాలేష్ కుమార్ ,శంకర్ నాయక్ స్పోర్ట్స్ సెక్రెటరీ ఏ గోపి, పిఓ పోశెట్టి ,స్పోర్ట్స్ కౌన్సిల్ ఉత్తం, దినేష్, మూర్తి, సునీత, సీనయ్య, వివిధ సంఘాల నాయకులు రాజేందర్, పి గంగాధర్, చెన్నయ్య, ఐదు జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.
నిజామాబాద్ విద్యుత్ సౌదా నల్గొండ,కరీంనగర్,వరంగల్ జిల్లాల క్రీడాకారులు తదితరులుపాల్గొన్నారు.



## మహబూబ్ నగర్ మార్కెట్ లోకి రినాల్ట్ ట్రైబర్ నూతన కారు విడుదల

యుక్త మోటార్స్ మహబూబ్ నగర్ నందు రినాల్ట్ ట్రైబర్ యంపివీ నూతన కారును యస్బీఐ ఛీఫ్ మేనేజర్ కిరణ్ ట్రెండ్ గ్రూప్ ఛైర్మన్ గట్టు గోపాల్ రెడ్డి తో కలిసి సోమవారం మార్కెట్ లోకి విడుదల చేసారు. ఈసందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రినాల్ట్ ట్రైబర్ నూతన కారు సరికొత్త 21 స్టాండర్డ్ ఫీచర్లతో, 6 ఎయిర్ బ్యాగ్స్, క్రూజ్ కంట్రోల్ సిస్టమ్,182 సెం.మీ. గ్రౌండ్ క్లియరెన్స్ , 5 నుండి 7 సీట్లు, 625 లీ. బూట్ స్పేస్, 38.1 సెం.మీ. లాండ్ స్పేస్ ఫ్లెక్స్ వీల్స్, 20.32 సెం.మీ. టచ్ స్క్రీన్ వైర్ లెస్ స్మార్ట్ఫోన్, ఎల్ఈడీ టెక్నాలజీ హెడ్ లైట్స్ కలిగి వుంటుంది. 3 రంగుల్లో పెట్రోల్ వర్షన్ లోలభించే ఈ కారు 19 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందని తెలిపారు. ఎక్స్ షోరూం ధర రూ. 8,64,999 లు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ గట్టు సిరిచందన రెడ్డి, కరూర్ వైశ్య బ్యాంక్ మేనేజర్ మాధురీ, సిబ్బంది ఆనంద్, శ్రీశైలం, సందీప్ మరియు కస్టమర్లు పాల్గొన్నారు.

# ప్రాంతీయ అస్తిత్వ రాజకీయాలకు,ఫెడరల్ స్ఫూర్తికి లోటు

## తెలంగాణ ఏర్పాటులో ఆయన తోడ్పాటు మరువలేనిది
## శిబూసోరేన్ మృతికి కెసిఆర్ సంతాపం

హైదరాబాద్, సాక్ష్యం న్యూస్:
జార్ఖండ్ ముక్తి మోర్చా అధినేత, జార్ఖండ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం వ్యక్తంచేశారు. ఆయన మరణం జార్ఖండ్, తెలంగాణ వంటి దేశ ప్రాంతీయ అస్తిత్వ రాజకీయాలకు, జాతీయ ఫెడరల్ స్ఫూర్తికి, ఆదివాసీ సమాజానికి తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా శిబూ సోరెన్‌తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి వారందించిన



సహకారాన్ని స్మరించుకున్నారు. దేశ ఫెడరల్ స్ఫూర్తిని ప్రతిఫలించే దిశగా, శిబూ సోరెన్ చేపట్టిన జార్ఖండ్ స్వరాష్ట్ర ఏర్పాటు ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి స్ఫూర్తి నింపిందన్నారు. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపన సమయంలో శిబూ సోరెన్‌ని హైదరాబాద్‌లో జరిగిన తొలి సభకు మొదటి అతిథిగా ఆహ్వానించుకున్నామని గుర్తు చేశారు. నాటి తెలంగాణ ఉద్యమానికి ఆయన తెలిపిన సంపూర్ణ సంఘీభావం మర్చిపోలేనిదని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించిన శిబూ సోరెన్, తాను ప్రారంభించిన తెలంగాణ మలిదశ ఉద్యమానికి అండగా నిలిచారని కేసీఆర్ తన కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేశారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు– సమయంలో కూడా శిబూ సోరెన్ మద్దతుగా నిలిచారని, జార్ఖండ్, తెలంగాణ ప్రజల ఉద్యమ విజయాలు దేశ ఫెడరల్ స్ఫూర్తికి, ప్రాంతీయ, సామాజిక న్యాయానికి దిక్సూచిగా నిలిచాయని కేసీఆర్ తెలిపారు. శిబూ సోరెన్ నేతృత్వంలోని జేఎంఎం పార్టీ తెలంగాణ ఉద్యమ సమయంలో కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండడంతో రాష్ట్ర ఏర్పాటు– కోసం ఒత్తిడి తేవడంలో కీలక పాత్ర పోషించిందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు– అనంతర కాలంలో 2022లో జార్ఖండ్‌లో శిబూ సోరెన్‌ని కలిసి వారి ఆశీస్సులు తీసుకున్న విషయాన్ని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తండ్రిని కోల్పోయి దుఃఖ సంద్రంలో మునిగిన వారి కుమారుడు జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌కు, వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## గిరిజన హక్కుల కోసం పోరాడిన యోధుడు

### శిబూసోరెన్ మృతికి కెటిఆర్ సంతాపం

హైదరాబాద్,ఆగస్ట్4 సాక్ష్యం న్యూస్:
జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం తనకు తీవ్ర బాధను కలిగించింద న్నారు. శిబు సోరెన్ మరణం కేవలం వ్యక్తిగతంగానే కాకుండా.. న్యాయం, గుర్తింపు, అచంచలమైన నిబద్ధత కలిగిన శకానికి ముగింపు. గిరిజన హక్కులు, ప్రాంతీయ స్వయం



నిర్ణయాధికారానికి పోరాడిన యోధుడు సోరెన్ అని చెప్పారు. తెలంగాణ ఉద్యమ గందరగోళ పరిస్థితుల్లో సోరెన్ తమకు అండగా నిలిచారని చెప్పారు. కీలకమైన దశలో తమ ఆందోళనలకు సంఘీభావం తెలపడం మాకు అదనపు బలాన్ని ఇచ్చిందన్నారు. సోరెన్ దార్శనికత, విలువలు ఎప్పటికీ నిలిచి ఉంటాయని, ఆయన కుటుంబ సభ్యులకు ఎక్స్ వేదికగా ప్రగాఢ సంతాపం తెలియజేశారు. 'భారత రాజకీయాల్లో ఒక మహోన్నత వ్యక్తి, గిరిజన హక్కులు, ప్రాంతీయ స్వయం నిర్ణయాధికారం కోసం అవిశ్రాంత పోరాట



యోధుడు, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ మరణం నాకు తీవ్ర బాధను కలిగించింది. ఆయన మరణం కేవలం వ్యక్తిగత నష్టం కాదు. ఇది న్యాయం, గుర్తింపు, గౌరవం పట్ల అచంచలమైన నిబద్ధతతో ఏర్పడిన ఒక శకానికి ముగింపును సూచిస్తుంది. తెలంగాణ ఉద్యమ గందోరగోళ పరిస్థితుల్లో అరుదైన దృఢ నిశ్చయంతో మాకు తోడుగా నిలిచారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌తో ఆయన సంఘీభావం, తెలంగాణ ఆందోళనకు నైతిక ప్రోత్సాహం కీలకమైన సమయంలో మాకు బలాన్ని ఇచ్చాయి. జార్ఖండ్ కోసం ఇదే మార్గంలో నడిచినందున ఆయన తెలంగాణ ఆత్మను అర్థం చేసుకున్నారు. తెలంగాణ ప్రజలు, బీఆర్ఎస్ కుటుంబం తరపున హేమంత్ సోరెన్, వారి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను. శిబు దార్శనికత, విలువలు మన సమిష్టి మనస్సాక్షిలో ఎప్పటికీ నిలిచి ఉంటాయి' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# మెదక్ ఎంపీ రఘునందన్ రావు చొరవతో పున:ప్రారంభమైన రోడ్డు విస్తరణ పనులు.!

## మండల బిజెపి సీనియర్ నాయకులు అశోక్ సాదుల!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.
శివ్వంపేట మండలంలోని చండి,



రెడ్యా తాండ, భోజ్యా తాండ, గోమారం, లచ్చిరెడ్డిగూడెం, నవాబ్ పేట్ గ్రామాలకు మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం (సి ఆర్ ఎఫ్ )సెంట్రల్ రోడ్ ఫండ్ ద్వారా నిధులను విడుదల చేయడం జరిగింది. అని శివంపేట్ మండల బిజెపి సీనియర్ నాయకులు అశోక్ సదుల్లా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితమే ఈ రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది అని ఈ రోడ్డు మొదటి దశలో ఉసిరికపల్లి, భీమ్లా తాండ, శంకర్ తాండ, పాంబండ, పోతులబోగూడ వరకు పూర్తయింది అనిరెండవ దశలో చండి, రెడ్యా తాండ, భోజ్యా తాండ, గోమారం, లచ్చిరెడ్డిగూడెం, నవాబ్ పేట్ గ్రామాలకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమై రాష్ట్ర ప్రభుత్వం మరియు రోడ్డు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల మధ్యలోనే నిలిచిపోవడం జరిగింది అని అన్నారు.ఈ విషయమై భారతీయ జనతా పార్టీ యువ నాయకులు, వెల్దుర్తి మండల ఇన్చార్జి అశోక్ సాదుల గత పదిహేను రోజుల క్రిందట మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ను కలిసి ఆగిపోయిన రోడ్డు పరిస్థితి గురించి వివరించడం జరిగింది అని గుర్తు చేశారు.

దానికి స్పందించిన ఎంపీ రోడ్డు సంబంధిత అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు ఫోన్ చేసి వీలైనంత త్వరగా రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలని హెచ్చరించారు అని అన్నారు. కాబట్టి ఇప్పుడు ఈ రోడ్డు విస్తరణ పనులు పున:ప్రారంభమయ్యాయి. గత పదిహేను సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో నర్సాపూర్ నియోజకవర్గానికి రెండుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రాతినిత్యం వహించిన సునితా లక్ష్మారెడ్డి తన స్వగ్రామానికి రోడ్డు తీసుకురాలేని ఘనత ఆమెకు దక్కిందని ఎద్దేవా



చేశారు. గతంలో పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సాపూర్ ఎమ్మెల్యేగా చిలుముల మదన్ రెడ్డి ఉన్నప్పటికీ ఆయన ఈ రోడ్ల గురించి పట్టించుకోలేదని అన్నారు.రాష్ట్రంలో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి అభివృద్ధి పైన ఊసే లేదని, దున్నపోతు మీద వాన పడ్డట్టే ఉందని అన్నారు. శివ్వంపేట మండలంలో రోడ్ల గురించి మరియు ఏ ఇతర సమస్యల గురించైనా ప్రజల పక్షాన కొట్లాడే పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు.

# బోదకాలు నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

## నూలు పురుగు దినోత్సవం విజయవంతం చేయాలి

## పిసి, పిఎన్డిటి, లపై సమీక్ష సమావేశం నిర్వహించిన (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 04, సాక్ష్యం న్యూస్:
కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా



వైద్య ఆరోగ్యశాఖ అధికారి, సంబంధిత సిబ్బందితో కలిసి ఆయన బోదకాలు నివారణ చర్యలు, జాతీయ నులిపురుగు దినోత్సవం పంపిణీ, పిసి, పిఎన్డిటి యాక్ట్ లపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ, బోదకాలు నివారణ కార్యక్రమం పై, ఈనెల 10 నుండి 25 వరకు ప్రత్యేక కార్యచరణ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వామ్యులు కావాలని ఆయన కోరారు, జిల్లాలోని ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు బయ్యారం, గార్ల, ముల్కనూర్, కోమట్ల గూడెం, గంగారం, కొత్తగూడ, మండలను ఎంపిక చేసి ప్రత్యేకంగా జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకోసం, ప్రోగ్రాం అధికారులు, జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు, సన్నాహక సమావేశాలు నిర్వహించి రెండు కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు, ప్రత్యేకంగా అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్ లలో కార్యచరణ నిర్వహించాలని ఆ తేదీలలో జరుగుతున్న కార్యక్రమాలను



వారి పర్యటనలో ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు, బోదకాలు నివారణ చర్యలు, నూలు పురుగు పంపిణీ కార్యక్రమం తగిన జాగ్రత్తలు వహిస్తూ ప్రభుత్వ సూచించిన ప్రకారం పంపిణీ చేయాలని ఆయన సూచించారు, ముందస్తుగా పంపిణీ చేయు గ్రామాలు, వార్డులలో విద్యాసంస్థలలో చదువుతున్న పిల్లలందరికీ సమాచారం అందించాలని, టామ్ టామ్ నిర్వహించాలని, ప్రత్యేక కళాజాత బృందాలతో విస్తృత ప్రచారం గావించి చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్యశాఖ సిబ్బందిని ఆయన ఆదేశించారు, ఈ కార్యక్రమంలో విద్యాశాఖ, స్త్రీ సంక్షేమ శాఖ, అన్ని సంబంధిత శాఖలు భాగస్వాములు అవుతూ ఏఎన్ఎం, అంగన్వాడి కార్యకర్త, ఆశ, ఆర్ బి ఎస్ కే సిబ్బంది ద్వారా కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన సూచించారు, జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులలో అక్రమ లింగ నిర్ధారణ, పరీక్షలు స్కానింగ్లు చేయకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, సూచించారు, ప్రభుత్వ సూచనల ప్రకారం ఆసుపత్రుల నిర్వహణ జరపాలని అందుకు క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది పోలీస్ సిబ్బంది క్రమం తప్పకుండా షెడ్యూలు ప్రకారం తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు, ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్స్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరం

## అర్హతకు మించి వైద్యం చేయరాదు

## ఆర్.ఎం.పి వైద్యుల తో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 04 (సాక్ష్యం న్యూస్):



జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో డి.ఎస్.పి తిరుపతిరావు, ఐఎంఐ అధ్యక్షుడు డాక్టర్ నెహ్రూ, సి డబ్ల్యూ సి మెంబర్స్, సంబంధిత వైద్య అధికారులు, లతో కలిసి జిల్లాలోని ఆర్ఎంపి లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో లింగ నిర్ధారణ పరీక్షలు, అర్హతకు మించి వైద్యం చేయడం అని తమ పరిధిలో ఉన్న ప్రభుత్వ సూచనల ప్రకారం మాత్రమే వైద్య సేవలు కొనసాగించాలని ఆయన అన్నారు, కొన్ని కొన్ని సందర్భాలలో క్షేత్రస్థాయిలో ఆర్ఎంపి సెంటర్లను సందర్శించగా అనధికారికంగా వైద్య సేవలు కొనసాగిన దృశ్యాలను గమనించడం జరిగిందన్నారు, అట్టి చర్య ఎట్టి పరిస్థితుల్లో చేయరాదని ఆయన ఆర్ఎంపి వైద్యులను ఆదేశించారు, డిఎస్పి తిరుపతిరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆర్ఎంపి వైద్యుల సేవలు బాధ్యతాయుతంగా నిర్వహించి ప్రజలకు సేవలు అందించాలి అని చెప్పారు, కరోనా కష్టకాలంలో ప్రజలకు ఎంతో సేవలు అందించారని వారికి గుర్తుకు చేశారు, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి, మెంబర్స్ పరికిపండ్ల అశోక్, అధ్యక్షుడు డాక్టర్ నెహ్రూ, సంబంధిత వైద్యుడు ప్రోగ్రాం అధికారులు ఆర్ఎంపి వైద్యులకు తగు సూచనలు చేశారు, ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కె ప్రసాద్, రాజు,సిబ్బంది ఆర్ఎంపి వైద్యుల సంఘం నుండి రవీంద్రాచారి, నజీర్, అధిక సంఖ్యలో ఆర్ఎంపి, పి ఎం పి వైద్యులు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ హామీల్లో ఉచిత బస్సు ప్రయాణం

## ఆగస్ట్ 15నుంచి అమలుకు చర్యలు: మంత్రి

అమరావతి,ఆగస్ట్4(సాక్ష్యం):
సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీని ఈ నెల 15 న తేదీ నుండి రాష్ట్రంలో అమలుకు శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ పథకం




అమల్లో ఎటు వంటి లోటుపాట్లు–, విమర్శలకు అవకాశం లేకుండా రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందన్నారు. వారి ఆదేశాల మేరకు ఇటు–వంటి పథకాన్ని ఇప్పటికే అమలు చేస్తున్న కర్ణాటక, తమిళనాడు మరియు తెలంగాణా రాష్ట్రాల్రో అమలు తీరును పరిశీలించేందుకు ముగ్గురు మంత్రులతో కూడిన బృందం ఆయా రాష్ట్రాల్లో్ల పర్యటించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. ఈ నెల 6 వ తేదీన జరిగే క్యాబినెట్ సమావేశంలో దీనికి ఆమోదముద్ర లబించనుందని మంత్రి తెలిపారు. ఈ పథకాన్ని రాష్ట్రంలో సమర్థ వంతంగా అమలు పర్చేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగరిదన్నారు. ఈ పథకం క్రింద రాష్ట్రానికి చెందిన మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకశాన్ని కల్పించడం జరిగిందన్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ– ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, అయితే ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను ఐ.డి. ప్రూఫులుగా చూపించాల్సి ఉంటు–ందన్నారు. రాష్ట్రంలో ఉన్న బస్సుల్లో 74 శాతం బస్సులు అంటే 6,700 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. తద్వారా ఏడాదికి దాదాపు రూ. 1,950 కోట్ల వ్యయం అవుతుందన్నారు. ఈ ఏడాది అదనంగా 3 వేల విద్యుత్ బస్సుల కొనుగోలుకు చర్యలు చేపట్టడం జరిగిందని, వచ్చే రెండెళ్లలో మరో 1,400 ఎలక్ట్రిక్ర్ బస్సులో కొనుగోలు చేయడం జరుగుతుం దన్నారు. డిమాండుకు తగ్గట్టు–గా డ్రైవర్లు, మెకానిక్ ల నియామకాలను కూడా చేపడతామన్నారు.

## అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ ప్రమాణం

అమరావతి,ఆగస్ట్4(సాక్ష్యం): ఏపీ హైకోర్టు అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ప్రమాణస్వీకారం చేయించారు.



తుహిన్ నియామకంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరింది. తుహిన్ కుమార్ స్వస్థలం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కత్తుల కవిటి గ్రామం. 1994 మార్చి 9న బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ఆయన పేరు నమోదైంది. 2000–2004 మధ్య హైకోర్టులో ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా సేవలు అందించారు. 2010–14 మధ్య జీఎంసీ తరఫున హైకోర్టులో స్టాండింగ్ కౌన్సిల్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2016–17లో ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

## రాజకీయాల్లో లోపించిన విలువలు

### గాంధీజీ ఆశయాలకు కట్టుబడ్డ మండలి

అమరావతి,ఆగస్ట్4(సాక్ష్యం): ఒకప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు చూశానని.. కానీ ప్రస్తుతం రాజకీయాలు చూస్తుంటే బాధేస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం విజయవాడలో మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లైట్ హౌస్ ఇన్ ది స్ట్రామ్ పుస్తకాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. దివి సీమ గాంధీగా మండల వెంకట కృష్ణారావు ప్రజల గుండెల్లో ఉండిపోయారన్నారు. మండల వెంకట కృష్ణారావుతో కలిసి తాను ఎమ్మెల్యేగా పని చేశానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. గాంధీజీ ఆశయాలను తూచా తప్పకుండా ఆచరించిన వ్యక్తి మండల కృష్ణారావు అని ఆయన పేర్కొన్నారు. ఎందరో మహానుభావులకు నిలయం కృష్ణాజిల్లా అని చెప్పారు. సమాజానికి ఎక్కడ ఇబ్బంది వచ్చినా తనకు వచ్చిన ఇబ్బందిగా భావించి పని చేసిన వ్యక్తి మండలి వెంకట కృష్ణారావు అని తెలిపారు. విద్య శాఖ మంత్రిగా పని చేసే సమయంలో.. అనేక సంస్కరణలకు మండలి కృష్ణారావు ఆద్యుడని పేర్కొన్నారు. తెలుగు భాషా సంస్కృతికి పని చేసిన వ్యక్తి ఆయన అని చెప్పారు. ప్రపంచ తెలుగు మహాసభలను తెలుగు వారికి పరిచయం చేసిన వ్యక్తి కూడా మండల కృష్ణారావేనని పేర్కొన్నారు. మండల కృష్ణారావు లక్షణాలు కుమారుడు మండల బుద్ధ ప్రసాద్‌కి కూడా వచ్చాయని




ప్రశంసించారు. దేశంలో కుటుంబ వ్యవస్థ ఉన్న ఏకైక దేశం భారత్ అని అన్నారు. అమెరికాలో తెలుగు వారి తలసరి ఆదాయం ఆ దేశం కంటే ఎక్కువ వస్తుందని చెప్పారు. అమెరికాలో ఇండియన్స్‌కి ఉద్యోగాలు ఇవ్వొద్దంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాత్కాలింగా చెప్పినా.. మనం లేకపోతే వాళ్లకి పనులు జరగవని వివరించారు. మన అవసరాలు వాళ్లకు ఉన్నాయి ఇవి మర్చిపోతు న్నారన్నారు. ఒకప్పుడు బిల్ గేట్స్ ఒక మాట అన్నారు... ప్రభుత్వం ఆంక్షలు పెడితే తాను ఇండియా వెళ్లి కంపెనీ పెడతానని చెప్పి.. హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ కంపెనీ స్థాపించారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

## వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజల్లో విస్తృత అవగాహన

### సచివాలయాలు పరిధిలో నేడు ర్యాలీలు :కలెక్టర్

ఏలూరు,ఆగస్ట్4(సాక్ష్యం): వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు విస్తృత అవగాహన కలిగించేందుకు ప్రతీ నెల 5వ తేదీన జిల్లాలోని అన్ని సచివాలయాలు పరిధిలో ర్యాలీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం ఏలూరు కలెక్టరేట్ నుండి వాట్సాప్ గవర్నెన్స్, పీ4, హర్ ఘర్ తిరంగా, తదితర కార్యక్రమాలపై అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లో వాట్సాప్ గవర్నెన్స్ ను తీసుకురావడం జరిగిందని, 9552300009 ఫోన్ నెంబర్ ద్వారా 570 లకు పైగా సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు వాట్సాప్ గవర్నెన్స్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ ను ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ర్యాలీలలో గ్రామస్థాయిలో విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, అగ్రికల్చర్, హార్టికల్చర్, సిరికల్చర్ అసిస్టెంట్లు–, ఏఎన్ఎంలుతదితర శాఖల ప్రభుత్వ సిబ్బంది పాల్గొనాలని, అలాగే కూడా ఈ ర్యాలీలో పాల్గొని అవగాహన కల్పించాలన్నారు. హర్ ఘర్ తరంగ్ కార్యక్రమంపై ప్రభుత్వం నిర్దేశిరచిన ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు., బంగారు కుటుంబాల దత్తత పై ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత పారిశ్రామికవేత్తల, ఎన్ ఆర్ ఐ లు, ఇలా అన్ని వర్గాల వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దత్తత తీసుకునే మార్గదర్శుల జాబితాను సిద్ధంచేసి బంగారుకుటు–ంబాలకు అనుసంధానం చేయాలన్నారు. బంగారు కుటు–ంబాల దత్తత స్వచందమేనని, మార్గదర్శుల అభీష్టమే తుది నిర్ణయమని కలెక్టర్ చెప్పారు. ఆగష్టు, 15వ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చేసిన ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు.

## స్కూటీని ఢీకొన్న లారీ

### ముగ్గురు విద్యార్థుల దుర్మరణం

పార్వతీపురం,ఆగస్ట్4(సాక్ష్యం): ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించి, ఓవర్ స్పీడ్, నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాలు వందలాది కుటుంబాల్లో విషాదాన్ని నింపుతున్నాయి. తాజాగా పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ముగ్గురు విద్యార్థులు ప్రయాణిస్తున్న స్కూటీని లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ముగ్గురు గిరిజన విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులు కొరిసిల గ్రామానికి చెందిన కార్తీక్, ఉదయ్, జగన్ గా గుర్తించారు. మృతుల్లో ఒకే కుంటుంబానికి చెందిన ఇద్దరు అన్న దమ్ములు ఉన్నారు. ఉదయ్ కిరణ్ ఇంటర్ సెకండియర్ చదువుతుండగా, కార్తీక్ పాలిటెక్నిక్, జగన్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు– తెలిపారు.

# సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి

**ఒక పరిశ్రమ వేస్ట్..మరో పరిశ్రమకు ముడిసరుకు**

**విజన్, పీపుల్, నేచర్, - టెక్నాలజీలకు ప్రాధాన్యం**

**అభివృద్ధి సూచికలపై సెం చంద్రబాబు సమీక్ష**

**మద్యం ఆదాయమే కాదు...ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యం**

**గత ప్రభుత్వంలో నాణ్యతలేని మద్యంతో ప్రజల ప్రాణాలు హరించారు.**

**మద్యం పాలసీపై అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష**



అమరావతి,ఆగస్ట్4(సాక్ష్యం): ఒక పరిశ్రమలో తయారైన వేస్ట్ మరో పరిశ్రమకు ముడి సరకు అయ్యేలా సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలని సిఎం చంద్రబాబు సూచించారు. అత్యుత్తమ సాంకేతికతను పాలనకు అనుసంధానించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఉత్పత్తులకు విలువ జోడింపు కీలకమన్న సీఎం.. దాని ద్వారానే రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. విజన్, పీపుల్, నేచర్, –టెక్నాలజీలకు ప్రాధాన్యమిస్తూ చేసే పాలనతో అత్యుత్తమ ఫలితాలు వస్తాయని సీఎం చంద్రబాబు అన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాలను సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, అభివృద్ధి సూచికలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఆర్థికాభివృద్ధితో పాటు రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాలు ముఖ్యమని సీఎం అన్నారు. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని పథకాలు, కార్యక్రమాలు రూపొందించాలని.. కనీస అవసరాలు అందించాలని దిశానిర్దేశం చేశారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం రూ.3,47,871 సాధించాలని, దానికి అనుగుణంగా 2029 నాటికి రూ. 5.42 లక్షలు తలసరి ఆదాయం లక్ష్యంగా పెట్టు–కోవాలన్నారు. ప్రభుత్వ శాఖలు ఆయా రంగాల్లో ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక లక్ష్యాలకు అనుగుణంగా విజన్ ఉండాలన్నారు. పథకాలతో పాటు– వారి ఆదాయాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మైనింగ్, వ్యవసాయ ఉత్పత్తుల్లో జీవీఏ ప్రధాన అంశమన్నారు. జీఎస్డీపీ వృద్ధి చెందితేనే ప్రజలకు మరింత సంక్షేమం, అభివృద్ధి అందించగలమని చెప్పారు. అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా ఏపీ తయారు కావాలని సీఎం ఆకాంక్షించారు. మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొద్దని...ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తుచేశారు. పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. సోమవారం సీఎం చంద్రబాబు సచివాలయంలో ఆబ్కారీ శాఖపై రివ్యూ చేశారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు– సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్ధతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే సూచన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో...అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు. పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని... ఇప్పుడు ఆ సమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని... ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ– డిస్టిల్డ్ లిక్కర్ ( ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సీఎంకు తెలిపారు.

# పిజి వైద్య కోర్సుల్లో ప్రభుత్వ కోటా

### 15శాతం పనిచేసే వైద్యులకు రిజర్వ్
### వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి

అమరావతి,ఆగస్ట్4(సాక్ష్యం): 2025–26 విద్యా సంవత్సరానికి పోస్ట్



గ్రాడ్యుయేట్ (పి.జి) వైద్య విద్య కోర్సుల ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యుల రిజర్వేషన్ కోటాను రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించింది. ఈ విషయంలో వైద్యారోగ్య శాఖ ప్రతిపాదనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదించారు. 2028–29 సంవత్సరంలో ప్రభుత్వాసుపత్రుల్లో క్లినికల్,నాన్ –క్లినికల్ స్పెషలిస్టుల అవసరాలను మదింపు చేసి ప్రభుత్వం రిజర్వేషన్ కోటాపై నిర్ణయం తీసుకొంది. దీంతో పాటు– ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పి హెచ్ సీ లు ) పనిచేసే వైద్యుల ఆకాంక్షలను కూడా పరిగణలోకి తీసుకుని రిజర్వేషన్ కోటా విషయంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు– వైద్యరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ తెలిపారు. 2025–26 సంవత్సరంలో జరిగే పి. జి. వైద్య విద్య కోర్సుల్లో జరిగే ప్రవేశాలల్లో 7 క్లినికల్ సబ్జెక్టుల్లో ప్రభుత్వ పిహెచ్ సీ వైద్యులకు 15శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పిడియాట్రిక్స్, గైనకాలజీ, ఎనస్తీషియా, ఎమర్జెన్సీ మెడిసిన్ మరియు రైడియాలజీ కోర్సుల్లో ఈ మేరకు రిజర్వేషన్ కల్పించారు. మొత్తం 17 కోర్సుల్లో పి. జి ప్రవేశాలు జరుగుతాయి. ప్రవేశాలు జరిగే మొత్తం 9నాన్ – క్లినికల్ కోర్సులో 30 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది.
ఈ విభాగాలు హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, బయో కెమిస్ట్రీ, ఏనాటమీ, ఫిజీయాలజీ, ఫొరెన్సిక్ మెడిసిన్, మైక్రోయ్బాలజీ, పాథాలజీ, సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్. 1144 ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే 2288 వైద్యుల ఆశలు, ఆకాంక్షలను కూడా దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్ పై నిర్ణయం తీసుకున్నామని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మంత్రిత్వ శాఖ కార్యదర్శి తో కూడిన ఆరుగురు ఉన్నతాధికారుల కమిటీ– 2028–29 సంవత్సరంలో స్పెషలిస్ట్ ల అవసరం పై మదింపు చేసి వివిధ విభాగాల్లో అవసరాలను గుర్తిస్తూ నివేదిక ఇచ్చిందని మంత్రి వివరించారు. ఉన్నత విద్య పొందాలనే ప్రభుత్వ వైద్యుల ఆశలు, ఆకాంక్షలను కూడా పరిగణలోకి తీసుకుని అవసరాల కంటే ఎక్కువగా ప్రభుత్వ వైద్యులకు పి.జి కోర్సుల్లో రిజర్వేషన్లు కల్పించాలని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రవేటు– వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా కింద లభించే 50శాతం పి.జి కోర్సుల్లో ప్రభుత్వం నిర్ణయించిన రిజర్వేషన్ కోటా మేరకు ప్రభుత్వ వైద్యులకు ప్రవేశాలు లభిస్తాయి. 15 శాతం రిజర్వేషన్ ప్రకారం 7 క్లినికల్ విభాగాల్లో 154 సీట్లు–, 9 నాన్ –క్లినికల్ విభాగాల్లో 30???రిజర్వేషన్ మేరకు 118 సీట్లు– ప్రభుత్వ వైద్యులకు అందుబాటు–లో ఉంటాయి. ఈ విధంగా మొత్తం 272 సీట్లను ప్రభుత్వం పీ హెచ్ సి వైద్యులకుకేటాయించింది. 2024–25 విద్యా సంవత్సరంలో జరిగిన పిజి వైద్య విద్య ప్రవేశాల్లో 312 మంది ప్రభుత్వ వైద్యులు ప్రవేశాలు పొందారు. ప్రభుత్వ వైద్యుల డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. గతానికి భిన్నంగా మూడవ రౌండ్ కౌన్సిలింగ్ పూర్తయ్యేవరకు పజి కోర్సుల్లో ప్రభుత్వ వైద్యులకు ప్రవేశాలను కల్పించాలన్న డిమాండ్ కు ప్రభుత్వం అంగీకరించింది. ఇప్పటి వరకు.. రెండవ రౌండ్ కౌన్సిలింగ్ పూర్తయిన తరువాత ప్రభుత్వ వైద్యులకు కేటాయించిన సీట్లలో మిగిలిన సీట్లను ఇతరులకు కేటాయించేవారు. ఈ సంవత్సరం జరిగే ప్రవేశాల్లో.. మూడవ రౌండ్ కౌన్సిలింగ్ పూర్తయిన తరువాత మిగిలిన సీట్లను ఇతరులకు కేటాయిస్తామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రభుత్వ పిహెచ్ సి ల్లో 3 సంవత్సరాల సర్వీసు చేసిన వైద్యులు పిజి కోర్సుల్లో రిజర్వేషన్ కోటాలో ప్రవేశాలు పొందేందుకు అర్హులు.

## రఘురామపై కానిస్టేబుల్ కేసు

### ఇక దీనిని కొనసాగించలేనని సుప్రీంకు వివరణ
### అఫిడవిట్ సమర్పించాలని ఆదేశిస్తూ విచారణ వాయిదా

న్యూఢిల్లీ,ఆగస్ట్4(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎంపీ రఘురామ కృష్ణరాజుపై పెట్టిన కేసును ఇక కొనసాగించలేనని సుప్రీంకోర్టుకు ఫిర్యాదుదారు కానిస్టేబుల్ ఫరూక్‌భాష తెలిపారు. 2022 జూన్‌లో రఘురామ, ఆయన కొడుకు భరత్‌పై ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ఫరూక్‌భాష కేసు పెట్టారు. రఘురామ ఇంటి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పట్టుకున్నారు. స్థానిక గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి రఘురామ, ఆయన భద్రతా సిబ్బంది ఫిర్యాదు చేశారు. డ్యూటీలో ఉన్న తనపై దాడికి పాల్పడ్డారని రఘురామ, ఆయన కొడుకు భరత్, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై అదే పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న గచ్చిబౌలి పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. గచ్చిబౌలి పోలీసులు తమ ఫిర్యాదును పట్టించుకోకుండా... తమపైనే ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడాన్ని హైకోర్టులో సవాలు చేశారు రఘురామ. హైకోర్టు తిరస్కరించడంతో సుప్రీంకోర్టును రఘురామ ఆశ్రయించారు. రఘురామ పిటిషన్‌పై జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్ ధర్మాసనం విచారణ జరిపింది. ఎంపీగా వై క్యాటగిరిలో సీఆర్‌పీఎఫ్ భద్రత ఉన్న సమయంలో అనేక ఘటనలు జరిగాయని రఘురామ తరపు సీనియర్ న్యాయవాది ఆదినారాయణరావు ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పట్టుకుని పోలీసు స్టేషన్‌లో అప్పజెప్పి... ఫిర్యాదు చేస్తే పోలీసులు తమపైనే ఎదురు కేసు పెట్టారని రఘురామ న్యాయవాది వివరించారు. వరుస ఘటనలకు సంబంధించిన వివరాలు కోర్టుకు అందించాలని రఘురామ న్యాయవాదిని ఆదేశించింది సుప్రీంకోర్టు ధర్మాసనం. అదే సమయంలో ఫిర్యాదు దారు కానిస్టేబుల్ ఫరూక్‌భాష తరపు న్యాయవాది జోక్యం చేసుకున్నారు. ఇకపై ఈ కేసును కొనసాగించేందుకు సిద్ధంగా ఆయన లేరని తనకు సమాచారం పంపినట్లు– ఫరూక్‌భాష న్యాయవాది తెలిపారు. అందుకు అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. విచారణను రెండు వారాలు సుప్రీంకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

## ఆదోని మున్సిపల్ హైస్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు

### విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆనందం

కర్నూలు,ఆగస్ట్4(సాక్ష్యం): కర్నూలు జిల్లా ఆదోనిలోని నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టిన విషయం తెలిసి చాలా ఆనందించానని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 1,725 మంది విద్యార్థులున్న ఆ స్కూల్‌లో ఈ ఏడాది అన్ని తరగతుల్లో 400 మందికిపైగా కొత్త విద్యార్థులు చేరడం ప్రభుత్వ విద్య పట్ల ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ఈ మేరకు మంత్రి లోకేశ్ సోషల్‌మీడియాలో పోస్టు పెట్టారు. నో అడ్మిషన్ బోర్డు పెట్టి, అడ్మిషన్స్ అయిపోయాయని తల్లిదండ్రులకు నచ్చచెబుతున్నా.. తమ పిల్లాడు ఒక్కడిని చేర్చుకోండి సార్ అని బతిమాలుతుంటే కాదనలేకపోతున్నామంటు–న్న హెడ్‌మాస్టర్ ఫయాజుద్దీన్, టీ–చర్లు, సిబ్బందికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రతి స్కూల్‌లో ఇలాగే నో అడ్మిషన్ బోర్డులు కనిపించాలి. తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కల్పించిన ఉపాధ్యాయులే ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌ను తీర్చిదిద్దే రథసారథులు'అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# తిరుమల భద్రతకు టిటిడి పెద్దపీట

### ఆధార్ వివరాలు తీసుకోమంటే విమర్శలా? భూమన వ్యాఖ్యలపై మండిపడ్డ భాను ప్రకాశ్

తిరుమల,ఆగస్ట్4(సాక్ష్యం): టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలపై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి స్పందించారు. తిరుమలలో ఏదో జరిగిపోతుందని భూమన కరుణాకర్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సోమవారం తిరుమలలో భానుప్రకాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తిరుమలలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాల హెచ్చరికలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. మూడంచెల భద్రతలో భాగంగా శ్రీవారి ఆలయం, భక్తులకు టీటీడీ భద్రత కల్పిస్తోందని భానుప్రకాష్ రెడ్డి ఉద్ఘాటించారు. భక్తుల భద్రత కోసమే మఠాలకు నోటీసులు ఇచ్చామని భానుప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. స్వామి వారికి నిత్య కైంకర్యాలు చేస్తున్న మఠాలు, పీఠాధిపతులంటే టీటీడీకి చాలా గౌరవం ఉందని ఉద్ఘాటించారు. మఠాల్లోనూ భక్తుల ఆధార్



వివరాలు తీసుకొని వసతులు కల్పించాలని నోటీసులు ఇచ్చామని గుర్తుచేశారు. తిరుమలలో భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు– చేయాలని సూచించామని పేర్కొన్నారు. వివరాలు తీసుకోవాలంటే.. హిందూధర్మం, మఠాలపై దాడి అని భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడతారా.. అని ప్రశ్నించారు. తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చింది వైసీపీయేనని భానుప్రకాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే ఏఐ టెక్నాలజీని వినియోగించి భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించడం సాధ్యం కాదంటూ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఖండించారు. టెక్నాలజీపై అవగాహన లేకుండా ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించే అంశంపై అధ్యయనం చేసేందుకు గూగుల్, టీసీఎస్ సంస్థలు ముందుకు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఈ సంస్థలు టీటీడీకి ఉచితంగా సేవలు అందిస్తున్నాయని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. దాతల సహాయంతో చేస్తున్న పనిని కూడా వృథా అనడాన్ని ఎల్వీ సుబ్రహ్మణ్యం విజ్ఞతికే వదిలేస్తున్నానని హితవు పలికారు. శ్రీవారి దర్శనం కోసం భక్తులు రోజుల తరబడి క్యూ లైనల్లో పడిగాపులు ఉండటం మంచిదా..? అని ప్రశ్నించారు. ప్రపంచం మొత్తం ఏఐ టెక్నాలజీని వినియోగిస్తోందని గుర్తు చేశారు. భక్తుల ఇబ్బందులు తొలగించడానికే ఏఐ టెక్నాలజీని వినియోగించాలని టీటీడీ బోర్డు తీర్మానం చేసిందని..ఇందులో ఎలాంటి తప్పు లేదని నాయుడు పేర్కొన్నారు.

## కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో కోదాడ కోపోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులకు పతకాలు




**కోదాడ ఆగస్టు 4 : (సాక్ష్యం)** ఖమ్మంలో జరిగిన సౌత్ ఇంటియా కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో కోదాడలోని శ్రీమన్నారాయణ కాలనీ కోపోకాన్ కరాటే క్లబ్ కు చెందిన 18 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో పోటీపడి పలు పతకాలు గెల్చుకున్నట్లు చీఫ్ ఇన్ స్ట్రక్టర్ ఆరె మాధవీలత తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ తమ కరాటే క్లబ్ కు చెందిన విద్యార్థులు శ్రేయాన్, ఆరాధ్య, అర్జున్, తీర్థ, శ్రీజ, సంకీర్తన, బ్లెస్సీ, మణికంఠ, జాన్వితలు ముఖ్య అతిథి షిహాన్ సందేష్ కుమార్ చేతుల మీదుగా మెడల్స్, ట్రోఫీ స్వీకరించారని తెలిపారు. విజేతలను పలువురు అభినందించారు.

## గంజాయి పట్టువేత: చిన్నగూడూరు ఎస్ఐ ప్రవీణ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా ప్రవర్తిస్తున్న ముగ్గురు వ్యక్తులు కనిపించారు. పరిశీలించగా వారి దగ్గర ఉన్న బ్లూ కలర్ బ్రీఫ్ కేస్ లో 12.440 కేజీ ల ఎండిన గంజాయి పట్టుబడింది. ఆ..ముగ్గురిని పట్టుకొని వివరాలు సేకరించగా 1.లునావత్ సుమన్ తండ్రి/%శీ% రాందాస్, వయస్సుబీ 28 సంవత్సరాలు, లంబాడ, వ్యవసాయం, ఆర్/శీ% జగ్యా తండా గ్రామం, కురవి మండలం 2. ఎలమశెట్టి సాయికుమార్%వా%/0 వెంకన్న, వయస్సు:29 సం.లు, కూలీ, ఆర్/%శీ% సూదనపల్లి గ్రామం, కురవి మండలం 3. పిట్టల రమేష్ తండ్రి/%శీ% వెంకటయ్య, వయస్సు: 34 సంవత్సరాలు, గౌడ, వ్యవసాయం, ఆర్/%శీ% మన్నెగూడెం గ్రామం చిన్నగూడూరు మండలం. అని తెలిసింది.. వారిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి రిమాండ్ చేయడం జరిగిందని చిన్నగూడూరు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు.

## మున్నూరు కాపు పటేల్స్ నూతన కమిటీ ఎన్నిక



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వీరమల్ల బాబురావు పటేల్ మరియు పాలకుర్తి మున్నూరు కాపు మండల అధ్యక్షుడిగా కొమురవెల్లి మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ పేర్కొన్నారు, మున్నూరు కాపు జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రాజు పటేల్ తో కలిసి రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ కమిటీని ప్రకటించడం జరిగింది, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వీరమల్ల బాబురావు పటేల్ నియమించారు, మండల గౌరవ అధ్యక్షులుగా మారపల్లి అంజయ్య పటేల్, మండల అధ్యక్షులుగా రాగం కొమరవెల్లి పటేల్, ఉపాధ్యక్షులుగా సుతారి శ్రీనివాస్ పటేల్, నియమించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ సోమవారం రోజున మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం నా సహాయశక్తిగా కృషి చేస్తానని రానున్న స్థానిక ఎన్నికలలో మున్నూరు కాపుకు అవకాశం ఇవ్వాలని. మన మున్నూరు కాపు కులస్తులు అందరూ ఏకం కావాలని, వార్డ్ మెంబర్ నుంచి జెడ్పిటిసి వరకు రాజకీయ రంగాలలో ముందస్తున ఉండాలని మనం మున్నూరు కాపు కుల బంధువులందరినీ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బొబ్బలి శ్రీనివాస్ పటేల్, వీరమల్ల బాబయ్య పటేల్, వీరమల్ల వెంకన్న పటేల్, వీరమల్ల సోమశేఖర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌లో వినతులను పరిశీలించి పరిష్కరించాలి

– ఇంచార్జి జిల్లా కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో









**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి ఆగస్ట్.04,(సాక్ష్యం న్యూస్)** గ్రీవెన్స్‌లో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో , రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్బంగా కొత్తగూడెం మండలం ఓటాయి (రెన్యా తండ) కు చెందిన మాలోత్ సంగీత ఇందిరమ్మ ఇల్లు సర్వే లో తమకు ఇల్లు మంజూరు కాలేదని సర్వే చేయించి తమకు ఇల్లు మంజూరు చేయగలరని కోరారు. నెల్లికుదురు మండలం రావిరాల కు చెందిన గుండె వెంకన్న తను వికాలంగుడనని చార్జింగ్ సైకిల్ ఇప్పించగలరని కోరారు. గార్ల మండలం బాలాజీ తండా లో గల భూమి తనకు పసుపు కుంకుమల కింద ఇతర వ్యక్తుల నుండి కొనుగోలు చేసి ఇచ్చిన భూమిని సాగు చేసుకుంటుండగా కొందరు వ్యక్తులు తమకు తెలియకుండా ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పట్టా చేయించుకున్నారని ఇప్పుడు తమను వ్యవసాయం చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని ధరావత్ సుశీల కోరారు. గార్ల మండలం బుద్దారం తండ గ్రామానికి చెందిన భూక్య రాందాస్ 2020 సం.లో సీతారామ ప్రాజెక్ట్ కింద తమ భూములు కోల్పోయి ఇంతవరకు డబ్బులు రాలేదని, తమ చుట్టు ప్రక్కల రైతులకు అందరికి డబ్బులు వచ్చాయని తమకు రావాల్సిన డబ్బులను ప్రభుత్వ నుండి ఇప్పించాలని కోరారు. గార్ల మండలం మర్రిగూడానికి చెందిన బానోత్ నవీన్ నాయక్ తమ తండ్రి ఆరోగ్య పరిస్థితి సరిగా లేనపుడు కొందరు వ్యక్తులు తమ తండ్రి పేరున ఉన్న భూమిని అక్రమంగా పట్టా పాసు పుస్తకాన్ని పొందారని అట్టి పాసు పుస్తకాన్ని రద్దు పరచి తమకు న్యాయం చేయాలని అన్నారు. ఈ సందర్బంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో వివిధ శాఖలకు సంబంధించి (130 ) దరఖాస్తులను సత్వర చర్యలకై సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ లో జెడ్.పి. సీఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఎ మదుసూదన రాజు, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, డి.డి.గ్రౌండ్ వాటర్ సురేష్, మత్స్య శాఖ అధికారి వీరన్న, ఇంచార్జి డి.బ్ల్యు.ఒ శిరీష, బి.సి, ఎస్.సి,మైనారిటీ అభివృద్ధి అధికారులు నరసింహస్వామి, శ్రీనివాస రావు పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, పరిశ్రమల అధికారి శ్రీ మన్నారాయణ రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల ఎల్.డి.ఎం. రాజేశ్వర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, భూ భారతి జిల్లా కో.ఆర్డినేటర్ సురేష్, పలు మండలాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 57 ఫిర్యాదులు: డిఆర్ఓ పద్మజ రాణి







**సంగారెడ్డి, ఆగస్టు 4, సాక్ష్యం న్యూస్ :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్బంగా డి ఆర్ ఓ పద్మజ రాణి అధికారులకు ఆదేశించారు. సోమవారము ,జిల్లా కల్లెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 57 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను డి ఆర్ ఓ పద్మజ రాణి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , జడ్పీ సీఈఓ జానకి రెడ్డి , పి డి డి ఆర్ డి ఓ జ్యోతి లకు విన్నవిస్తూ వివిధ సమస్యలకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# అలవికాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

- రైతు సమస్యలపై బిఆర్ఎస్ ఉద్యమం – 7న కలెక్టరేట్ ఎదుట ధర్నా
- ప్రోటోకాల్ పాటించకుండా ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అవమానిస్తున్నారు
- అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు
- ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలకు కూడా గత ప్రభుత్వంలో సరైన గౌరవం లభించింది
- జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి – నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి







**వెల్దుర్తి. సాక్ష్యం న్యూస్ :** మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, మెదక్ జిల్లా సీనియర్ పార్టీ నాయకులు కాంటారెడ్డి తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అలవికాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని, మళ్లీ పాత రోజులను ప్రజల ముందటికి తెస్తున్నారని, 2014 ముందు ఎలాగైతే గత ప్రభుత్వాలలో రైతులు మందు సంచుల కోసం లైన్లో చెప్పులు, ఆధార్ కార్డులు పెట్టారో ఇదే తరహాలో నేటి ప్రజా పాలనా అని చెప్పుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అదే పరిస్థితి దాపురించిందన్నారు.రైతులకు సన్న వడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేసిన ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా, మెదక్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ వద్ద మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన జిల్లా రైతులతో భారీ ధర్నా కార్యక్రమం ఉంటుందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. అనంతరం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో అన్ని వర్గాల వారు ఇబ్బందులు పడుతున్న కానీ ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని, మెదక్ జిల్లాలో సగటు వర్షపాతాలు నమోదు కాక రైతులు ఆకాశానికి చూస్తూ ఉంటే అటు సింగూర్ నుండి ఇటు ఘనపురం ఆయకట్టుకు నీళ్లు విడుదల చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ఇటు కొండపోచమ్మ సాగర్ నుండి హల్దీ ప్రాజెక్టులోకి నీళ్లు వదిలితే దాదాపు నాలుగు మండలాల ప్రజలకు సాగునీటి కష్టాలు తప్పుతాయని, వెంటనే కొండపోచమ్మ సాగర్ నుండి సింగూర్ నుండి నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రజల నుంచి ఎన్నుకోబడ్డ ఎమ్మెల్యేను కాదని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, ప్రోటోకాల్ పాటించకుండా ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అవమానిస్తున్నారని, గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు జరిగాయా ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలకు కూడా గత ప్రభుత్వంలో సరైన గౌరవం ఇచ్చి కార్యక్రమాలు చేయించిన ఘనత కేసీఆర్ దే అన్నారు.ఇప్పటికీ మెదక్ జిల్లాలో 40 శాతం మందికి రుణమాఫీ కాక, సన్న వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇవ్వకుండా మోసం చేసిన ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, మెదక్ జిల్లా కేంద్రంలో ఏడవ తారీఖు జరిగే ధర్నా కార్యక్రమానికి రైతులు నాయకులు కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మెదక్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు కృష్ణారెడ్డి, బట్టి జగపతి, మాజీ జడ్పీటీసీలు మండల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పిల్లర్ తర్వాత స్లాప్ వేయకూడదు

– గోడల నిర్మాణం తర్వాత స్లాబ్ వేయాలి – ఎంపీడీవో సత్తయ్య



**కొండాపూర్ ఆగస్టు 4 సాక్ష్యం న్యూస్** మండల కేంద్రంలో కొండాపూర్, మన్సాన్పల్లి గ్రామాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు కట్టడాలను, మెజర్మెంట్లను సోమవారం ఎంపీడీవో సత్తయ్య తో కలిసి పంచాయతీ ఏఈ సౌజన్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని ఇందిరమ్మ ఇల్లు నిర్మించే లబ్ధిదారులు బేస్మెంట్ పూర్తి తర్వాత పిల్లర్స్ వేసి స్లాప్ వేస్తున్నారన్నారు. పిల్లర్స్ వేసిన తర్వాత స్లాప్ వేస్తే లబ్ధిదారులకు రికార్డు నమోదు కాదని కావున పిల్లర్స్ పూర్తి అయిన తర్వాత గోడలు నిర్మాణం చేపట్టాలన్నారు. గోడల నిర్మాణం అనంతరం స్లాబ్ వేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా తొందరపాటుతో పిల్లర్స్ పై స్లాబ్ చేసినట్లయితే రికార్డు లో నమోదు కాక డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ కావడం జరగదని దీనివల్ల లబ్ధిదారులు ఇబ్బంది పడడం జరుగుతుందని కావున పంచాయతీ ఏఈ సూచన మేరకే ఇల్లు నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఉన్నారు.

# సొంత నిధులతో అభివృద్ధి చేస్తా..

– ప్రజల సేవ కోసమే మైనంపల్లి సర్వీస్ – 30 సంవత్సరాలుగా ప్రజల కోసమే సేవ
– అధికారం కోసం పాకులాడలేదు – మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు





**రామాయంపేట ఆగస్టు 4 సాక్ష్యం న్యూస్ :** సొంత నిధులతో మైనంపల్లి సర్వీస్ సమితితో నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తానని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు ఆయన రామాయంపేట పట్టణ పరిధిలోని వినాయక కృషింగ్ మిషన్ ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ఏ పదవి లేకుండా అధికారం లేకుండా ప్రజలకు అనుబంధంగా మంచినీరు ట్యాంకుల ద్వారా సప్లై చేయడమే కాకుండా పేద పెళ్లికూతురులకు ఆర్థిక సాయం చేసి ప్రజల హృదయాల్లో నిలిచిపోయమన్నారు ఎట్టి పరిస్థితిలో సేవా అభివృద్ధి కార్యక్రమాలకు వెనుకకు తగ్గేది లేదన్నారు ఎమ్మెల్యే రోహిత్ రావు పరంగా అభివృద్ధి చేస్తే మాత్రం మైనాపల్లి సర్వీస్ తో రామాయంపేట మండలం తో పాటు మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు కోమటిపల్లి తాండ రోడ్డు గత రెండు సంవత్సరాలుగా నిలిచిపోయిందని దారంతా రాళ్ల కంకరతో కష్టంగా ఉందని తండావాసులు తెలపడంతో ఆయన రెండు నెలల్లో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు తెలంగాణతోపాటు కాంగ్రెస్ ముందుకు వెళుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాత్రావు బ్లాక్ కమిటీ అధ్యక్షుడు ఏసు గారి రమేష్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు చిలుక గంగాధర్ సుందర్ సింగ్ దేమే యాదగిరి రామాయంపేట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి కోనాపూర్ సిద్ధ రాములు సాగర్ శంకరయ్య హనుమంతరావు లంబాడి బాబు నాగేష్ పచ్చంటి రాము వినాయక కేసర్ రాజిరెడ్డి సుంకోజి దామోదర్ ఇసుక ప్రకాష్ ఎనీ శెట్టి అశోక్ ఎనిశెట్టి సంతోష్ వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు


## హాలో బీసీ... చలో ఢిల్లీ...

**– టీపీసీసీ ఓబీసీ వైస్ చైర్మన్ టిసి శ్రీనివాస్ ముదిరాజ్**



దేవరకద్ర ఆగస్టు 4 సాక్ష్యం న్యూస్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం దేశంలోనే మొదటిసారిగా కులగణను పూర్తి చేయడంతో పాటు కుల గణన ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా బీసీల వెనుకబాటు తనం జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్య, ఉపాధి అవకాశాలలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ముఖ్య ఉపముఖ్యమంత్రి ,మంత్రివర్గ సభ్యులు, టీపీసీసీ అధ్యక్షులు, లోక్ సభ ,రాజ్యసభ, ప్రతిపక్షద్దేశంతో రెండు బిల్లులను ఆమోదించి అసెంబ్లీ తీర్మానం అనంతరం గవర్నర్ ఆమోదం తర్వాత బిల్లు ఆమోదం కొరకు రాష్ట్రపతికి పంపించిన విషయం తెలిసిందే. కాగా రిజర్వేషన్లకు సంబంధించి బిల్లులు రాష్ట్రపతి ఆమోదముద్ర కోసం ఈనెల 5న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం ఉన్నదని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టి పి సి సి ఓ బి సి వైస్ చైర్మన్ టి సి శ్రీనివాస్ ముదిరాజ్ కోరారు. ఆయన ఆదివారం రాత్రి హాలో బీసీ చలో ఢిల్లీ అనే కార్యక్రమంలో పాల్గొనడానికి ఢిల్లీ వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా జ్యోతి తో మాట్లాడుతూ రాష్ట్రపతి కార్యాలయంలో పెండింగ్లో బీసీ రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని అందుకోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉ నాయకులు దేశ పార్లమెంటు సభ్యులంతా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చే కార్యక్రమంలో భాగంగా ఈనెల ఐదు, ఆరు ,ఏడు తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు దేవరకద్ర వాసి అయిన టిపిసిసి ఓబిసి వైస్ చైర్మన్ టిసి శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. అందుకుగాను దేశవ్యాప్తంగా గల బీసీ సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు, ఎమ్మెల్యేలు ,ఎంపీలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు అందరూ కూడా పాల్గొంటారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గం లోని ప్రతి బిసి బిడ్డ పాల్గొనాలని ఆయన కోరారు.బీసీ మేధావులు ,విద్యార్థి, ఉద్యోగ, కుల సంఘాల అసంఖ్యాకంగా ఢిల్లీకి తరలివచ్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుటకు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

## ఉరేసుకుని రైతు ఆత్మహత్య



నాగర్ కర్నూల్ : ఆగస్టు 4 సాక్ష్యం న్యూస్ నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని బిజినేపల్లి మండలంలో విషాదం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం మంగనూరు గ్రామానికి చెందిన రైతు బత్తుల శ్రీశైలం(50) ఆదివారం రాత్రి చేనుకు కంచె వేసే స్తంభానికి ఉరేసుకున్నాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని జిల్లా హాస్పిటల్ కు తరలించారు. మృతునికి భార్య ముగ్గురు కుమార్తెలు ఒక కొడుకు ఉన్నారు. మరణానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## శివునికి జలాభిషేకం





చిన్నంబావి.మండలం ఆగస్టు 4 సాక్ష్యం న్యూస్ శ్రావణమాసం రెండవ సోమవారం పుష్కలంగా వర్షాలు కురిసి. పాడిపంటలతో అన్నదాత ఆనందంగా ఉండాలని. ఇలాంటి అంటు వ్యాధులు రాకుండా చూడాలని అంటూ వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్ద మారూర్ గ్రామంలో సోమవారం శ్రీశ్రీశ్రీ. సీతరాముల ఆంజనేయ స్వామి ఆలయంలో కృష్ణానది జలాల నుండి నీళ్లను తీసుకొచ్చి దేవుళ్లకు జలాభిషేకం చేశారు గ్రామ కుల పెద్దలైన దేవలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కనుల పండుగ నిర్వహించారు శివాలయంలో శివునికి జలాభిషేకం చేశారు భజన భజంతులతో కలిసి వెళ్లి అమ్మవార్లకు జలాభిషేకం చేసి మొక్కలు మొక్కుకున్నారు ఈ అనవైతి గత 35 సంవత్సరాలుగా పెద్దమారూర్ గ్రామంలో కొనసాగుతుంది ప్రతి ఏటా గ్రామ శివాలయంలో అభిషేకం చేయడం అనవైతి కొనసాగుతుంది అని గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు రమణయ్య నరేందర్ గౌడు హనుమంతరావు శివారెడ్డి ఎస్ శ్రీనివాసులు ధర్మారెడ్డి శివకుమార్ సతీష్ గొల్ల ఆంజనేయులు కోటి శ్రీనివాసులు యాదగిరి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాలలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..

**– గడపగడపకు బీజేపీ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి**





దేవరకద్ర ఆగస్టు 4 సాక్ష్యం న్యూస్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రంగాల్లో పూర్తిగా విఫలం అయిందని తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారము మండల పరిధిలోని గు రకొండ గ్రామంలో మహా సంపర్క్ అభియాన్ ఇంటింటికి బిజెపి ఇంటింటికి పోలింగ్ బూత్ అధ్యక్షులు అనే కార్యక్రమంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండ కట్టారు. బిజెపితోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి కార్యకర్తలు అండగా నిలవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఒక తుగ్లక్ పాలన నడుస్తున్నదని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్ పై కాంగ్రెస్ కొత్త డ్రామా చేస్తుందని స్థానిక సంస్థల ఎన్నికలను పక్కదోవ పట్టించడానికి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ పార్లమెంట్ బిజెపి కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి, దేవన్న సాగర్, నారాయణరెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు కృష్ణంరాజు, కేపిఆర్ యూత్ అధ్యక్షులు రాజు, మధు, గ్రామ కమిటీ బిజెపి అధ్యక్షులు బూత్ కమిటీ అధ్యక్షులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించండి

**– జిల్లా అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ కీమ్య నాయక్**



వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 4 సాక్ష్యం న్యూస్ ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్య నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదు దారులకు తగిన సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణికి మొత్తం 53 ఫిర్యాదులు వచ్చాయనీ తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య ఇప్పటివరకు ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ లో ఉన్న ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు, మంత్రి నుండి వచ్చిన దరఖాస్తులు, కలెక్టర్ కార్యాలయాని వచ్చిన దరఖాస్తుల పెండింగ్ వివరాలను వివరించారు. వచ్చే వారం లోగా దరఖాస్తులు అన్ని పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### దేవాలయంలో భక్తులకు అన్నదానం..



దేవరకద్ర ఆగస్టు 4 సాక్ష్యం న్యూస్ మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవాలయంలో సోమవారము భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన నారాయణ సక్కుబాయి వారి కుమారుడు కోడలు రామోజీ రేణుక దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి వారము ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితిగా వస్తున్నది అని అర్చకులు నాగరాజు తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు నందు ఆలయ సిబ్బంది వారు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 43 ఫిర్యాదులు







గద్వాల ఆగస్టు 4 సాక్ష్యం న్యూస్ ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 43 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన జిల్లాల అభివృద్ధి కోసం నీతి ఆయోగ్ ద్వారా చేపట్టిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆరు కీలక సూచికలలో విశేష కృషి చేసిన జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ని శనివారం గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ద్వారా రాజ్ భవన్ లో అవార్డు పొందిన సందర్భంగా జిల్లా అధికారులు కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి దరఖాస్తులు నిల్



దేవరకద్ర ఆగస్టు 4 సాక్ష్యం న్యూస్ మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం అధికారులు నిర్వహించిన ప్రజావాణికి దరఖాస్తులు నిల్ అని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. గత వారం వచ్చిన దరఖాస్తులను పరిశీలన చేసి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణయ్య , మండల విద్యాశాఖ అధికారి బలరాం, అంగనవాడి సూపర్వైజర్ గీత, ఆర్డబ్ల్యూఎస్ ఎ ఈ కీర్తి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### ఢిల్లీకి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



దేవరకద్ర ఆగస్టు 4 సాక్ష్యం న్యూస్ బిసి రిజర్వేషన్ల అమలు కోసం సోమవారం దేవరకద్ర మండల కేంద్రంలో నుంచి స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ నాయకులు చలో ఢిల్లీ పోరుబాట పట్టారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి మండల నాయకులు కార్యకర్తలు అందరు కూడా ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. బీసీ రిజర్వేషన్ అమలుకోసమై ఎన్ని రోజులైనా పోరుబాట చేస్తామని కేంద్రంపై ఒత్తిడి తీసుకొని వస్తామని నాయకులు అన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**– జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేసిన ఎబివిపి నాయకులు**



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 4 సాక్ష్యం న్యూస్ మఖ్తల్ మాగనూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గగ్వార్ కు ప్రజావాణి లో వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏబీవీపీ నాయకులు అందజేశారు. అనంతరం ఎబివిపి రాష్ట్ర నాయకులు ఎస్.వినయ్ కుమార్ కలెక్టర్ సమస్యల గురించి వివరించారు. మఖ్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 500 మందికి పైగా విద్యార్థులు ఉన్నత విద్యా కోసం గ్రామాల నుండి వస్తున్న విద్యార్థులకు శిథిలావస్థకు చెందిన పాత భవనంలోనే పాఠాలను వింటున్నారు. పైన స్లాబ్ ఎప్పుడు కూలి తలపై పడుతుందో అనే భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. కనీసం కూర్చోడానికి బెంచీలు కూడా లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. 300 మంది బాలికలకు 3 మూత్రశాలలే ఉండడంతో బహిరంగ కూడా వెళ్ళలేక సమస్యలతో సతమతమవుతున్నారు. బాలురకు అయితే అసలు మరుగుదొడ్లే లేక బహిరంగ ప్రదేశాల వెళ్ళలేక తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆర్వోపాడయిపోయినందున తాగడానికి మంచినీరు లేవు. విద్యార్థులకు తగినన్ని శౌచలయాలు , పెచ్చులు ఊడుతున్న స్లాబ్ లు, తరగతి గదులో బీటలు పారిన గోడలు , ఉర్దూ మీడియం మరియు ఒకేషనల్ తరగతి గదులో సరిపడ బెంచీలు లేవు వర్షా కాలంలో కళాశాల మైదానంలో నీరు నిలుస్తున్న సందర్భాలలో కీటకాలు, విష సర్పాలు వస్తుంటాయి.ప్రహరీ గోడలు లేక పందులు స్వైర విహారం చేస్తున్నాయి. అసాంఘిక కార్యక్రమాలు కూడా నిలువగా మారిందని అత్యంత దారుణంగా ఉన్న పరిస్థితుల,విద్యార్థులు సమస్యలతో సవాసాలు గురించి అడిషనల్ కలెక్టర్ సంచిత్ గగ్వార్ కు వివరించారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎబివిపి నాయకులు కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు జిల్లా కన్వీనర్ ,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

### వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూగా బాధ్యతలు చేపట్టిన ఎన్ కీమ్య నాయక్




వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 4 సాక్ష్యం న్యూస్ అదనపు కలెక్టర్ రెవెన్యూ విధులు నిర్వహిస్తున్న జి. వెంకటేశ్వర్లు ఫ్యూచర్ సిటీ కి బదిలీ అయినందున వారి స్థానంలో కొత్తగా వచ్చిన ఎన్.కీమ్య నాయక్ సోమవారం వనపర్తి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు. కొత్తగా వచ్చిన అదనపు కలెక్టర్ కు పరిపాలన అధికారి భాను ప్రకాష్ పుష్ప గుచ్ఛం తో స్వాగతం పలికారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన నాయకులు



దేవరకద్ర ఆగస్టు 4 సాక్ష్యం న్యూస్ దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారము గ్రామానికి చెందిన లింగం బంతి జ్యోతి దాసరి బాలమణి అనే లబ్ధిదారులకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. నిర్మాణం పనులు కూడా త్వరగా పూర్తి అయ్యేందుకు లబ్ధిదారులు కృషి చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ నరసింహారెడ్డి, కొండ అంజన్ కుమార్ రెడ్డి, ఆది హనుమంత్ రెడ్డి కమ్మరి బాలస్వామి రాఘవేందర్ కొండల్ రాంపండు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ ప్రజా వాణికి 21 పిర్యాదులు



గద్వాల ఆగస్టు 4 సాక్ష్యం న్యూస్ బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పట్ల వెంటనే స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎస్సై లను, సీ.ఐ లను జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్పి వై.మోగిలయ్య, అలంపూర్, గద్వాల్ సీఐ లు రవి బాబు,టాటా బాబు, పాల్గొన్నారు.




# భారత్ అద్భుత విజయం

**రసవత్తరంగా సాగిన మ్యాచ్**

**భారత్ 6 పరుగుల తేడాతో విన్**

**ఐదు టెస్టుల సిరీస్ 2-2తో సమం**

లండన్ ఓవల్ టెస్టులో భారత్ అద్భుత విజయం సాధించింది. ఐదో మ్యాచ్‌లో నెగ్గాలంటే 35 పరుగులు కాపాడుకుంటూ, నాలుగు వికెట్లు పడగొట్టాల్సిన దశలో టీమ్‌ఇండియా అద్భుతంగా పోరాడింది. 339-6తో బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్‌ను 367 పరుగులకే ఆలౌట్ చేసింది. రసవత్తరంగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ 6 పరుగుల తేడాతో నెగ్గింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమం అయ్యింది. 339-6తో ఐదో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్, మరో 28 పరుగులు చేసి చివరి నాలుగు వికెట్లు కోల్పోయింది. 374 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ 367 స్కోర్‌కే ఆలౌటైంది. ఐదో రోజు ఇంగ్లాండ్ చేతిలో నాలుగు వికెట్లతో, 35 పరుగులు కావాల్సిన దశలో ఆట ప్రారంభించింది. ఈ దశలో టీమ్‌ఇండియా ఐదో రోజు తొలి ఓవర్‌లోనే జెమీ స్మిత్ వికెట్ తీసింది. ఆ తర్వాత జెమ్మీ ఓవర్టన్, జోష్ టంగ్ వికెట్లు కూడా తొందరగానే కూల్చినా, గస్ అట్కిసన్ (29 బంతుల్లో 17 పరుగులు) పోరాడాడు. మరోవైపు, గాయపడిన వోక్స్ బ్యాటింగ్‌కు వచ్చాడు. ఈ దశలో అట్కిసన్ పోరాడాడు. వీలుచికినప్పుడల్లా పరుగులు సాధిస్తూ, టీమ్‌ఇండియా అభిమానుల్లో గబులు రేపాడు. కానీ, చివర్లో సిరాజ్ అద్భుత బంతికి అట్కిసన్‌ను బౌల్డ్ చేసి జట్టుకు విజయం ఖరారు చేశాడు. టీమ్‌ఇండియా బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 5, ప్రసిద్ధ్ కృష్ణ 4, ఆకాశ్ దీప్ 1 వికెట్ దక్కించుకున్నారు.కాగా, ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో ఇంగ్లాండ్ నెగ్గగ, ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో మ్యాచ్ లో భారత్ విజయం సాధించింది. ఇక ప్రతిష్ఠాత్మక లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో టీమ్‌ఇండియా పోరాడి ఓడింది. నాలుగో మ్యాచ్‌లో ఇంగ్లాండ్ మరోసారి భారత్‌పై పైచేయి సాధించి నెగ్గింది. దీంతో నాలుగు టెస్టులు ముగిసేసరికి ఇంగ్లాండ్ 2-1తో లీడ్‌లోకి వెళ్లింది. తాజాగా లండన్ వేదికగా జరిగిన ఐదో మ్యాచ్ లో టీమ్‌ఇండియా అద్భుతంగా పోరాడి 6 పరుగుల విజయం సాధించింది. దీంతో సిరీస్ 2-2తో సమం అయ్యింది. భారత్ చారిత్రాత్మక

**విజయానికి 5 ప్రధాన కారణాలు..**

ఓవల్ టెస్ట్‌లో భారత్ 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇంత తక్కువ తేడాతో భారత్ విజయం సాధించడం టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి. ఐదో టెస్టులో భారత్ విజయం అందుకోవడంతో ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ 2-2తో డ్రాగా ముగిసింది. ఐదో టెస్ట్‌లో మొదటి ఇన్నింగ్స్ కేవలం 224 పరుగులకే ఆలౌట్ కావడం నుంచి 6 పరుగుల చారిత్రాత్మక విజయాన్ని అందుకోవడం వరకు చాలా అద్భుతాలు



జరిగాయి. ఓవల్ టెస్ట్‌లో భారత జట్టు విజయం సాధించడానికి దోహదపడిన ఐదు విషయాలు గురించి తెలుసుకుందాం. జస్ప్రీత్ బుమ్రా ఐదో టెస్ట్ ఆడటం లేదు, కాబట్టి మహ్మద్ సిరాజ్ భారత్ అత్యంత అనుభవజ్ఞుడైన ఫాస్ట్ బౌలర్. పేస్ అటాక్‌కు నాయకత్వం వహిస్తూ, అతను మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ మానసికంగా చాలా బలంగా కనిపించాడు, అతని ప్రతి బంతి ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌ను ముప్పతిప్పలు పెట్టింది. అతని బాడీ లాంగ్వేజ్ చూసి, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్‌దీప్ బౌలింగ్ కూడా చాలా భిన్నంగా కనిపించింది. సాధారణంగా భారత జట్టు లీడ్ బౌలర్ బాగా రాణిస్తున్నట్లు కనిపిస్తుంది, కానీ అతనికి మద్దతు లభించదు. ఓవల్ టెస్ట్‌లో, ఒకవైపు, మహమ్మద్ సిరాజ్ నాయకత్వం వహిస్తూ 9 వికెట్లు పడగొట్టాడు, అయితే ప్రసిద్ధ్ కృష్ణ అతనికి పూర్తి మద్దతు ఇచ్చి మ్యాచ్‌లో మొత్తం 8 వికెట్లు పడగొట్టాడు. సిరీస్ అంతటా, భారత జట్టు యాజమాన్యం బ్యాటింగ్‌లో ప్రత్యేక వ్యూహాన్ని అనుసరించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 153 పరుగులకే 6 వికెట్లు కోల్పోగా, చివరి 4 వికెట్లు 71 పరుగులు జోడించి భారత్ గౌరవప్రదమైన స్కోరును 224కు చేర్చింది. రెండో ఇన్నింగ్స్ ముగిసే సమయానికి వాషింగ్టన్ సుందర్ 53 పరుగులు చేసి, భారత స్కోరును 400కి దగ్గరగా తీసుకెళ్లాడు. సుందర్ ఇన్నింగ్స్ ఆడి ఉండకపోతే, ఇంగ్లాండ్‌కు 330-340 లక్ష్యాన్ని సాధించి ఉండేది. ఐదో రోజు, ఇంగ్లాండ్ గెలవడానికి 35 పరుగులు చేయాల్సి వచ్చింది. ఐదో రోజు కేవలం 4 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశారు. ఇన్నింగ్స్‌లో 80 ఓవర్ల తర్వాత, భారత జట్టుకు కొత్త బంతి అందుబాటులో ఉంది. సిరాజ్, కృష్ణ పాత బంతిని చాలాసార్లు స్వింగ్ చేస్తున్నారు, దీని కారణంగా ఇంగ్లీష్ బ్యాట్స్‌మెన్ ఆడలేకపోయారు. భారతదేశం కొత్త బంతిని తీసుకొని ఉంటే, బహుశా అది పాత బంతి కంటే ఎక్కువగా బౌన్స్ అయ్యేది, అటువంటి పరిస్థితిలో ఆడటం బ్యాట్స్‌మెన్‌కు ఈజీ అయ్యేది. యశస్వి జైస్వాల్ ఓవల్ టెస్ట్‌కు ముందు 8 ఇన్నింగ్స్‌లలో 323 పరుగులు చేశాడు. అదే సమయంలో, ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లోని చివరి 6 ఇన్నింగ్స్‌లలో జైస్వాల్ నిరంతరం విఫలమై ఉన్నాడు. చివరగా, ఓవల్ టెస్ట్‌లో ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 23 పరుగుల ఆధిక్యంలోకి వచ్చినప్పుడు జైస్వాల్ సెంచరీ చేశాడు. రెండవ ఇన్నింగ్స్‌లో, జైస్వాల్ 118 పరుగులు చేసి తన దాహాన్ని తీర్చుకున్నాడు. అతని కారణంగా, భారతదేశం రెండవ ఇన్నింగ్స్‌లో 396 పరుగులను చేరుకోగలిగింది.

**స్కోర్లు:**
**భారత్- 224 - 396**
**ఇంగ్లాండ్- 247 - 367**

## ఇంగ్లండ్ తిక్క కుదిర్చిన భారత బౌలర్లు

ప్రసిద్ధ్ కృష్ణ, మహ్మద్ సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఇంగ్లండ్ తిక్క కుదిర్చారు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో విదేశీ గడ్డపై జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో చివరి మ్యాచ్‌ను భారత్ గెలవడం ఇదే తొలిసారి. గతంలో భారత్ విదేశీ గడ్డపై 16 ఐదు టెస్టుల సిరీస్‌లను ఆడింది. వాటిలో చివరి టెస్టులో 6 సార్లు ఓడిపోయింది. చివరి టెస్ట్ మ్యాచ్ 10 సార్లు డ్రాగా ముగిసింది. ఇప్పుడు చివరకు భారత జట్టు విదేశాల్లో జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో చివరి మ్యాచ్‌ను గెలుచుకోవడంలో విజయం సాధించింది. హ్యారీ బ్రూక్, జో రూట్ రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ జట్టుకు హీరోలుగా నిరూపించుకున్నారు. ఈ ఇద్దరు ఆటగాళ్లు సెంచరీలు సాధించారు. బ్రూక్ కేవలం 91 బంతుల్లోనే వేగంగా పరుగులు సాధించి సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో అతను 14 ఫోర్లు, రెండు సిక్సర్లతో సహా 111 పరుగులు చేశాడు. రూట్ 110 పరుగులు చేశాడు. ఓపెనర్‌గా వచ్చిన బెన్ డకెట్ కూడా మంచి బ్యాటింగ్ ప్రదర్శించి 54 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఐదవ రోజు, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్ లో రాణిచారు. 3 వికెట్లు పడగొట్టారు. ఆ తర్వాత క్రిస్ వోక్స్ గాయపడినప్పటికీ బ్యాటింగ్‌కు వచ్చాడు. భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులు చేసింది. ఆ తర్వాత కరుణ్ నాయర్ హాఫ్ సెంచరీతో 57 పరుగులు సాధించాడు. మిగిలిన బ్యాట్స్‌మెన్ బాగా రాణించడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఇంగ్లాండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులు చేసి, తొలి ఇన్నింగ్స్ ఆధారంగా 23 పరుగుల కీలకమైన ఆధిక్యాన్ని సంపాదించింది. ఆ తర్వాత జాక్ క్రౌలీ ఇంగ్లాండ్ తరపున అత్యధికంగా 64 పరుగులు చేశాడు. అదే సమయంలో భారత్ తరపున మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ చెరో నాలుగు వికెట్లు పడగొట్టారు. రెండో ఇన్నింగ్స్‌లో భారత బ్యాట్స్‌మెన్ బాగా ఆడారు. యశస్వి జైస్వాల్ 118 పరుగులు చేసి సెంచరీ సాధించాడు. నైట్‌వాచ్‌మన్‌గా వచ్చిన ఆకాష్ దీప్ 66 పరుగులు చేశాడు. రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ కూడా అర్ధ సెంచరీలు సాధించారు. ఈ ఇద్దరు ఆటగాళ్లు జట్టు స్కోరును 300 పరుగుల మైలురాయిని దాటించడంలో కీలక పాత్ర పోషించారు. జడేజా, సుందర్ 53-53 పరుగులు చేశారు. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 396 పరుగులు చేసింది. 23 పరుగుల ఆధిక్యంలో ఉన్న తర్వాత ఇంగ్లాండ్ 374 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.



## క్రిస్ వోక్స్ రియల్ హీరో..!

క్రికెట్‌లో ఒంటి చెత్తో బ్యాటింగ్ అంటే మాటలు కాదు. ఒకవైపు వికెట్లు పడిపోతుంటే.. తన తోటి ఆటగాళ్లు క్యాబిన్‌కి పరుగు పెడుతుంటే.. క్రీజ్ మీద ఒంటరిగా నిలబడి జట్టు గౌరవాన్ని కాపాడే బ్యాట్స్‌మెన్ నిజంగా హీరో. అలాంటి సందర్భాల్లో జట్టుకు పునాదిగా నిలిచేవాడే అసలైన వీరుడు. అలాంటి ఓ సందర్భమే ఓవల్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో జరిగింది. లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్ వేదికగా భారత్ ,ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న ఐదో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా అద్భుతం చేసింది. ఇంగ్లాండ్‌పై థ్రిల్లింగ్ విక్టరీ కొట్టి.. సిరీస్‌ను సమం చేసింది. ఇంగ్లాండ్ పై ఓడిపోయే టెస్టులో 6 పరుగుల తేడాతో సూపర్ విక్టరీ నమోదు చేసింది. ఐదో రోజు గెలుపుకి నాలుగు వికెట్లు కావాల్సి ఉండగా.. భారత బౌలర్ మహ్మద్ సిరాజ్ 5 వికెట్లు, ప్రసిద్ధ్ కృష్ణ 4 వికెట్లు తీసి టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించారు..ఈ మ్యాచ్ తొలి రోజు ఆటలో క్రిస్‌వోక్స్ గాయపడిన సంగతి తెలిసిందే. బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తూ క్రిస్ వోక్స్ గాయపడగా.. అతని భుజానికి తీవ్ర గాయమైంది. గాయం కారణంగా అతడు చేతికి స్లింగ్ తగిలించుకుని కనిపించాడు. దీంతో అతను ఈ మ్యాచ్‌కు పూర్తిగా దూరమైనట్లేనని అందరూ భావించారు. ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఒక్కొక్కరిగా పెవిలియన్‌కి వెళ్తుండటం.. మరో వికెట్ పడితే మ్యాచ్ భారత్ గెలవడం ఖాయం అనుకున్నప్పుడు.. అప్పుడు వచ్చాడు క్రీజులోకి క్రిస్ వోక్స్. అవసరమైతే క్రిస్ బ్యాటింగ్ చేస్తాడని జో రూట్ ముందుగానే చెప్పినట్టుగానే.. తన జట్టును ఓటమి నుంచి తప్పించడానికి క్రిస్ వోక్స్ బ్యాటింగ్‌కి వచ్చాడు. చేతికి గాయం కావడంతో ఒంటి చేత్తో బ్యాటుని పట్టుకుని క్రీజులోకి వచ్చాడు క్రిస్ వోక్స్. దీంతో అతనికి స్ట్రైక్ ఇవ్వకుండా గస్ అట్కిన్సన్ బ్యాటింగ్ చేయడం మొదలెట్టాడు. క్రిస్ వోక్స్ 11వ ఆటగాడిగా బ్యాటింగ్‌కు వచ్చినప్పటికీ.. ఒక బాల్ కూడా ఫేస్ చేయకముందే.. ఇండియా బౌలర్లు మ్యాజిక్ చేయడంతో ఇన్నింగ్స్ ముగిసిపోయింది.




## సిరాజ్ అద్భుత ప్రదర్శనతోనే గెలిచాం

### టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్

మహమ్మద్ సిరాజ్ అద్భుత ప్రదర్శనతోనే ఓడిపోయే మ్యాచ్‌లో విజయం సాధించామని టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. అతను జట్టులో ఉండటం తమ అదృష్టమని చెప్పాడు. ఉత్కంఠగా సాగిన ఆఖరి టెస్ట్‌లో టీమిండియా 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. 339/6 ఓవర్ నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్.. 367 పరుగులకు ఆలౌటైంది. మహమ్మద్ సిరాజ్(5/104) ఐదు వికెట్లతో భారత్‌కు చిరస్మరణీయ వియాజయాన్నందించాడు. సిరాజ్‌తో పాటు ప్రసిధ్ కృష్ణ(4/126) నాలుగు వికెట్లు తీయగా ఆకాష్ దీప్ ఓ వికెట్ పడగొట్టాడు. ఈ గెలుపుతో ఐదు టెస్టుల సిరీస్ 2-2తో సమంగా నిలిచింది. ఈ సిరీస్‌లో అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చిన శుభ్‌మన్ గిల్.. భారత్ తరపున ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. మ్యాచ్ అనంతరం మాట్లాడిన శుభ్‌మన్ గిల్.. కెప్టెన్‌గా ఈ సిరీస్‌ను సమం చేసుకోవడం సంతోషంగా ఉందన్నాడు. 'ఈ సిరీస్ హోరాహోరీగా సాగింది. ప్రతీ మ్యాచ్‌లోనూ ఆఖరి రోజు వరకు ఏ జట్టు గెలుస్తుందో కూడా చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఇది ఇరు జట్ల అత్యుత్తమ ప్రదర్శనను తెలియజేస్తోంది. తప్పక గెలవాల్సిన ఈ మ్యాచ్‌లో విజయం సాధించినందుకు చాలా సంతోషంగా ఉంది. సిరాజ్, ప్రసిధ్ కృష్ణ అద్భుతంగా బౌలింగ్ చేయడంతో కెప్టెన్‌గా నా పని సులువైంది. బంతి రెండు వైపులా స్వింగ్ కావడంతో ఇంగ్లండ్ బ్యాటర్లు ఒత్తిడికి లోనయ్యారు. ఈ ఉదయం మా బౌలర్ల స్పెల్ అద్భుతం. ఈ విజయంపై మేం చాలా నమ్మకంగా ఉన్నాం. ఇంగ్లండ్ బ్యాటర్లు నిన్న కూడా ఒత్తిడిలో కనిపించారు. ఒత్తిడిలో చాలా తప్పిదాలు జరుగుతాయి. నాలుగో రోజు ఆట ఆఖరి సెషన్‌లో వారు చేసిన 36 పరుగులను ఒత్తిడిలోనే చేశారు. సిరాజ్‌లాంటి బౌలర్‌ను ప్రతీ కెప్టెన్ కావాలనుకుంటాడు. ఐదు టెస్ట్ మ్యాచ్‌ల్లో అతను వేసిన ప్రతీ బంతి, ప్రతీ స్పెల్ తన సర్వస్వాన్ని ఇచ్చింది. ప్రతీ కెప్టెన్, ప్రతీ జట్టు అతనిలాంటి ఆటగాడిని కోరుకుంటుంది. అలాంటి ఆటగాడు మా జట్టులో ఉండటం మా అదృష్టం. ఈ సిరీస్ సమం అవ్వడం సంతోషంగా ఉంది. ఈ సిరీస్ ఆసాంతం ఇరు జట్లు అద్భుతంగా ఆడాయి. ఆఖరి రోజు వరకు ఏ జట్టు గెలుస్తుందో చెప్పలేని రీతిలో ఈ సిరీస్ సాగింది. ఇరు జట్లు బ్రాండ్ ఆఫ్ క్రికెట్ ఆడాయి. ఈ సిరీస్‌లో అత్యుత్తమ బ్యాటర్‌గా నిలవడం చాలా సంతోషంగా ఉంది. ఈ సిరీస్ ముందే బ్యాటర్‌గా సత్తా చాటాలనుకున్నాను. దాని కోసం కొన్ని విషయాలపై ప్రత్యేక దృష్టి సారించాను. అత్యుత్తమ బ్యాటర్‌గా నిలవడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. ఆ లక్ష్యాన్ని అందుకోవడం సంతోషంగా, సంతృప్తికరంగా ఉంది. బ్యాటర్‌గా రాణించేందుకు టెక్నికల్‌గా, మానసికంగా బలంగా ఉండటంపై ఫోకస్ పెట్టాను. మానసికంగా దృఢంగా ఉంటేనే.. రాణించగలుగుతారు. మా యంగ్ టీమ్ కాదు.. గన్ టీమ్'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.

## విడాకులపై సైనా-కశ్యప్ యూటర్న్

ఇటీవలె విడిపోతున్నట్లు ప్రకటించిన బ్యాడ్మింటన్ జంట సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ మళ్లీ ఒక్కటయ్యారు. ఈ మేరకు "మళ్లీ ప్రయత్నిస్తున్నాం" అంటూ సైనా శనివారం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ పోస్ట్ చేసింది. "కొన్నిసార్లు దూరం వల్ల ఉనికి విలువ తెలుస్తుంది. బంధాన్ని కొనసాగించేందుకు మేము మళ్లీ ప్రయత్నిస్తున్నాం" అని పోస్ట్‌లో పేర్కొంది. 2018లో సైనా, కశ్యప్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. గత కొంతకాలంగా వరుసగా గాయాల బారిన పడిన సైనా, ఫామ్‌ను కోల్పోయారు. చివరిసారిగా 2023 జూన్‌లో ప్రొఫెషనల్ సర్క్యూట్‌లో ఆడారు. తాను ఆర్థరైటిస్‌తో బాధపడుతున్నట్లు గతేడాది ప్రకటించిన సైనా, కెరీర్‌పై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. సైనా



కశ్యప్‌తో కలిసి ఉన్న ఫొటోను ఆమె షేర్ చేశారు.కాగా, అంతకుముందు గత నెలలో సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ తమ ఏడేళ్ల వివాహ బంధానికి ముగింపు పలుకుతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్వయంగా సైనా వెల్లడించారు. ఎంతో ఆలోచించి, చర్చించిన అనంతరం తాను, కశ్యప్ విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు సైనా ప్రకటించారు. "జీవితం కొన్ని సార్లు మనల్ని విభిన్న మార్గంలోకి తీసుకెళ్తుంది. సుదీర్ఘ చర్చలు ఎన్నో ఆలోచనల తర్వాత నేను, కశ్యప్ విడిపోవాలని నిర్ణయించుకున్నాం. ప్రశాంతతను ఎంచుకున్నాం. ఈ సమయంలో మా గోప్యతకు గౌరవం ఇస్తారని భావిస్తున్నాం" అని సైనా తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. హైదరాబాద్‌లోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ తీసుకుంటుండగా వీరి మధ్య స్నేహం మొదలైంది. ఆ తర్వాత ప్రేమగా మారగా, ఒలింపిక్ కాంస్య పతకం, ప్రపంచ నెంబర్ వన్ ర్యాంకింగ్‌తో ప్రపంచ ఐకాన్‌గా మారారు.సైనా అద్భుత కృషికి గానూ 2009లో అర్జున అవార్డు, 2010లో రాజీవ్ గాంధీ ఖేల్ రత్న అవార్డులన్నుఆమె అందుకున్నారు. సైనా ప్రధాన బ్యాడ్మింటన్ పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడమే కాక వివిధ ట్రోఫీలు, పతకాలను కూడా సాధించారు. క్రీడల్లో ప్రపంచ నంబర్ 1 ర్యాంకింగ్‌ను కలిగి ఉన్న ఏకైక భారత మహిళా క్రీడాకారిణిగా రికార్డ్ నెలకొల్పారు. మరోవైపు, కాంపిటీటివ్ బ్యాడ్మింటన్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన కశ్యప్, ఆ తర్వాత కోచింగ్‌పై దృష్టిపెట్టారు. కశ్యప్ ప్రపంచ టాప్ 10లోకి ప్రవేశించి 2014 కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణాన్ని గెలుచుకున్నారు. 32 సంవత్సరాల తర్వాత ఒక భారతీయ బ్యాడ్మింటన్ ఆటగాడు కామన్వెల్త్ క్రీడల్లో బంగారు పతకం సాధించడం అదే తొలిసారి.

# క్రిస్ వోక్స్ గాయంవల్లే గెలిచే మ్యాచ్‌లో ఓడాం

## ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్

తొలి రోజు ఆటలోనే క్రిస్ వోక్స్ గాయపడటం తమ విజయవకాశాలను దెబ్బతీసిందని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తెలిపాడు. వోక్స్ గాయపడినా జట్టు కోసం బ్యాటింగ్‌కు దిగడం గొప్ప విషయమని చెప్పాడు. ఉత్కంఠగా సాగిన ఆఖరి టెస్ట్‌లో టీమిండియా 6 పరుగుల తేడాతో విజయం సాధించింది.339/6 ఓవర్ నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్.. 367 పరుగులకు ఆలౌటైంది. మహమ్మద్ సిరాజ్(5/104) ఐదు వికెట్లతో భారత్‌కు చిరస్మరణీ వియాజయాన్నందించాడు. సిరాజ్‌తో పాటు ప్రసిధ్ కృష్ణ(4/126) నాలుగు వికెట్లు తీయగా ఆకాష్ దీప్ ఓ వికెట్ పడగొట్టాడు. ఈ గెలుపుతో ఐదు టెస్టుల సిరీస్ 2-2తో సమంగా నిలిచింది. ఇంగ్లండ్ విజయం కోసం గాయంతో బ్యాటింగ్‌కు దిగిన క్రిస్ వోక్స్(0 నాటౌట్)తో కలిసి గస్ అట్కిన్సన్(17) పోరాడినా ఫలితం లేకపోయింది.ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన బెన్ స్టోక్స్.. ఆఖరి టెస్ట్‌కు దూరమవ్వడం నిరాశకు గురి చేసిందన్నాడు. 'మ్యాచ్ ఆడకుండా డ్రెస్సింగ్ రూమ్‌లో ఉండటం చాలా కష్టంగా ఉంటుంది. ఇది మరో అద్భుతమైన పోరాటం. ఈ



మ్యాచ్ కూడా ఐదో రోజుల పాటు సాగింది. ఇరు జట్లు విజయం కోసం తీవ్రంగా ప్రయత్నించాయి. సాయశక్తులా పోరాడాయి. ఈ మ్యాచ్‌లో మేం గెలవకపోవడం నిరాశకు గురిచేసింది. కానీ ఇంగ్లండ్ ప్రదర్శన పట్ల నేను గర్వపడుతున్నాను. ఈ సిరీస్ గెలవకపోవడం కూడా నిరాశకు గురి చేసింది.గాయంతో క్రిస్ వోక్స్ బ్యాటింగ్‌కు దిగడం అద్భుతం. కండిషన్స్ డిమాండ్ చేస్తే బ్యాటింగ్ చేయాలనే ఆలోచనతో క్రిస్ వోక్స్ ఉన్నాడు. నిన్న మొత్తం గాయమైన చేతితో బ్యాటింగ్ ఎలా చేయాలని అతను ఆలోచించాడు. ఇరు జట్లలో విరిగిన చేతులు, కాళ్లతో ఆడిన ఆటగాళ్లు ఉన్నారు. ఇది వారి దేశం తరపున ఆడటం ఎంత ముఖ్యమో తెలియజేస్తోంది. గాయాలతో బ్యాటింగ్ చేయడం పట్ల నేను గర్వపడుతున్నాను. శుభ్‌మన్ గిల్ కూడా గర్వపడుతాడని అనుకుంటున్నా.భారత్, ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్ ఎప్పుడూ పెద్ద సిరీసే. మైదానంలో చాలా భావోద్వేగాలను చూస్తారు. అయితే మైదానంలో చోటు చేసుకున్న ఘటనలపై మేం ఏడుస్తూ కూర్చోం. భారత ఆటగాళ్లు కూడా అంతే. అదంతా ఆటలో భాగమే. మైదానం బయట మేమంతా స్నేహితులమే. ఈ సిరీస్‌లో ఆల్‌రౌండర్‌గా నా పాత్రను నిర్వర్తించడానికి నేను చాలా కష్టపడ్డాను. ఈ మ్యాచ్ ఆడలేకపోవడం తీవ్ర నిరాశకు గురి చేసింది. రిహాబిలిటేషన్ తీసుకొని యాషెస్ సిరీస్‌కు సిద్ధమవ్వాలి.ఆట ఆరంభంలోనే ఓ బౌలర్ గాయపడితే ప్రణాళికలు మొత్తం మారిపోతాయి. రెండో ఇన్నింగ్స్‌లో మా బౌలర్లు చూపించిన పోరాటం అద్భుతం. ఆటగాళ్ల నుంచి మేం కోరుకునేది ఒక్కటే.. జట్టు కోసం వారి సర్వస్వం ఇవ్వాలి. మా బౌలర్లలో ఒకరు గాయపడటం మా విజయవకాశాలను దెబ్బతీసింది. అయినా మా ముగ్గురు బౌలర్లు అసాధారణ ప్రదర్శన కనబర్చారు.'అని బెన్ స్టోక్స్ చెప్పుకొచ్చాడు.

# కూలీ'లో సైమన్ క్యారెక్టర్ ఆల్ మోస్ట్ హీరో లాంటిది

**ఫస్ట్ టైం విలన్ క్యారెక్టర్ చేయడం వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్**

**రజనీకాంత్ గారితో కలిసి వర్క్ చేయడం వెరీ మెమరబుల్**

**కూలీ పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను**

**ప్రీరిలీజ్ ఈవెంట్ లో కింగ్ నాగార్జున**

**కూలీ నా డైమండ్ జూబ్లీ పిక్చర్. సైమన్ క్యారెక్టర్ లో నాగార్జున గారు అదరగొట్టారు**

**ఈ సినిమా బిగ్ హిట్ సాధించాలని కోరుకుంటున్నాను**

**స్పెషల్ వీడియో బైట్ లో సూపర్ స్టార్ రజనీకాంత్**

సూపర్ స్టార్ రజనీకాంత్, లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్ లో ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ నిర్మించిన క్రేజీ పాన్ ఇండియా యాక్షన్ మూవీ 'కూలీ'. కింగ్ నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆమిర్ ఖాన్, సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతి హాసన్ ముఖ్య పాత్రల్లో కనిపిస్తున్నారు. ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ఆసియన్ మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఆగస్టు 14న ఈ చిత్రం గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ & ప్రెస్ మీట్ నిర్వహించారు.

ప్రీరిలీజ్ ఈవెంట్ కి కింగ్ నాగార్జున మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ''నిన్నేపెళ్లాడతా' చేసిన తర్వాత 'అన్నమయ్య' చేస్తుంటే.. 'ఇప్పుడెందుకు ఇలాంటి కథ' అని కొందరు నిరుత్సాహ పరిచే ప్రయత్నం చేశారు. అయితే నాకు కొత్తదనం ఇష్టం. సెట్‌కు వెళ్లాక బోర్ కొట్టకూడదంటే డిఫరెంట్ పాత్రలు చేయాలి. ఆ ప్రయత్నంతోనే ఇంతకాలం పని చేశాను. కొన్ని దెబ్బలు తిన్నా. మంచి మంచి విజయాలూ అందుకున్నాను. ఒకరోజు లోకేశ్ నన్ను కలిసి 'మీరు విలన్‌గా చేస్తానంటే మీకో కథ చెబుతా. లేదంటే కాసిన్ని సినిమా కబుర్లు చెప్పి టీ తాగి వెళ్లిపోతా' అన్నారు. లోకేష్ 'ఖైదీ,' విక్రమ్ నా ఫేవరట్ ఫిలిమ్స్. ఆ సినిమాలు చూసిన తర్వాత ఎప్పటికైనా ఈ దర్శకుడితో పనిచేయాలని బలంగా అనుకున్నా. 'కూలీ' కథ చెప్పిన తర్వాత నాకు చాలా నచ్చింది. 'రజనీ సర్ ఈ కథ ఒప్పుకొన్నారా' అని అడిగా. ఎందుకంటే ఈ కథలో 'సైమన్' పాత్ర కథలో ఆల్ మోస్ట్ హీరోలాంటిది. లోకేష్ హీరో విలన్స్ ని ఈక్వెల్ గా చూపిస్తాడు. నా కెరీర్‌లో మొదటిసారి లోకేశ్ కథ చెబుతుంటే రికార్డు చేసుకున్నా. ఇంటికి వెళ్లాక మళ్లీ మళ్లీ విన్నా. నాకు అనిపించిన కొన్ని మార్పులు చెప్పా. మరొకరైతే, ఈజీగా తీసుకుంటారు. కానీ, నేను చెప్పిన విషయాలు పరిగణనలోకి తీసుకుని 'సైమన్' పాత్రను లోకేశ్ తీర్చిదిద్దిన విధానం నాకు నచ్చింది. రజనీ సర్ చెప్పినట్లు ఎప్పుడూ మంచి వాళ్లగానే సినిమాలో నటిస్తే బాగుండదు కదా (నవ్వుతూ). వైజాగ్‌లో మా ఫస్ట్ షూట్ జరిగింది. రెండో రోజు షూటింగ్ సందర్భంగా రికార్డు చేసిన వీడియో సోషల్‌మీడియాలో లీకై వైరల్ అయింది. అది సీన్ చూసి 'మనుషులు ఇంత ఈవిల్ గా ఉంటారా?' అని లోకేష్ ని అడిగాను. ఇంతకంటే ఈవిల్ గా ఉంటారని చెప్పారు. మీలో లోపల కూడా ఒక ఈవిల్ ఉన్నారని చెప్పారు. క్యారెక్టర్ పెర్ఫార్మెన్స్ కి అది కాంప్లిమెంట్ గా తీసుకున్నాను. ఈ సినిమాను నిర్మించిన సన్ పిక్చర్స్ ఖర్చు చేయడానికి ఏమాత్రం వెనకడుగు వేయదు. కానీ, వాళ్లు ఇచ్చిన బడ్జెట్‌లో రూ.5కోట్లు మిగిల్చి మరీ లోకేశ్ సినిమా పూర్తి చేశాడు. షూట్ సమయంలో ఆరు కెమెరాలతో పనిచేస్తాడు. చాలా వరకూ సన్నివేశాలు సింగిల్ టేక్‌లో ఒకే అయిపోయేవి. సినిమా కట్ వెర్షన్ చూసి డబ్బింగ్ చెబుతుంటే ఇంత బాగా నటించామా? అనిపించింది. నాకు మూవీలో నెగెటివ్ రోల్ ఇచ్చినా ఈ పాత్ర చేసిన అనుభూతి పాజిటివ్‌గా ఉంది. సత్యరాజ్, శ్రుతిహాసన్, సౌబిన్, ఉపేంద్ర అందరూ చాలా అద్భుతంగా నటించారు. ఈ షూటింగ్ సమయంలో రజనీ సర్ స్వయంగా వచ్చి నన్ను కలిసి మాట్లాడారు. అది ఆయన గొప్పదనం. నన్ను కలిసినప్పుడు కొద్దిసేపు అలాగే చూస్తూ ఉండిపోయారు. 'మీరు ఇలా ఉన్నారని తెలిస్తే మన సినిమాలో నాగార్జున వద్దని లోకేశ్‌కు చెప్పేవాడిని'అని అన్నారు.(నవ్వుతూ) ఆయనతో కూర్చొని మాట్లాడటం అద్భుతం. ఆయన యాక్టింగ్, స్టైల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇన్నేళ్ల తర్వాత, ఇన్ని సినిమాలు చేసినా కూడా రజనీ సర్ పక్కకు వెళ్లి డైలాగ్స్ ప్రాక్టీస్ చేస్తారు. ఇంకా కొత్తగా చేసేందుకు ప్రయత్నిస్తారు. థాయ్‌లాండ్‌లో 17 రోజుల పాటు రాత్రి పూట యాక్షన్ సీక్వెన్స్ తీశాం. దాదాపు 350మందికి పైగా చాలా కష్టపడ్డాం. చివరి రోజు మొత్తం అందరినీ రజనీ సర్ పిలిచి తలో ఒక ప్యాకెట్ ఇచ్చి ఇంటికి వెళ్లేటప్పుడు పిల్లలకు ఏమైనా తీసుకెళ్లండి అన్నారు. అంత మంచి హృదయం ఉన్న వ్యక్తి ఆయన. ఆయన కలిసి పని చేయడం వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్. ఇక అనిరుధ్ మ్యూజిక్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వరుసగా హిట్స్ ఇస్తూనే ఉన్నాడు. ఇందులో బ్యాగ్రౌండ్ స్కోర్ అద్భుతంగా ఉంటుంది. ఈ సినిమాలో పని చేసిన అందరికీ థాంక్ యూ. ఇది నాకు చాలా పాజిటివ్ ఎక్స్పీరియన్స్ ఇచ్చిన సినిమా. చాలా న్యూ ఎక్స్పీరియన్స్ ఇచ్చింది. ఈ సినిమా చేస్తూ ఒక బెటర్ యాక్టర్ గా ఫీల్ అయ్యాను. ఈ సినిమా చాలా పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను'అన్నారు



స్పెషల్ వీడియో బైట్ లో సూపర్ స్టార్ రజనీకాంత్ మాట్లాడుతూ.. తెలుగు సినిమా ప్రేక్షకులకు. నమస్కారం నేను ఇండస్ట్రీకి 50 ఏళ్లు. ఈ సంవత్సరంలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో నేను నటించిన 'కూలీ' ఆగస్టు 14న రావడం సంతోషంగా ఉంది. కూలీ నా డైమండ్ జూబ్లీ పిక్చర్. తెలుగులో రాజమౌళి ఎలాగో తమిళంలో లోకేశ్ కనగరాజ్ అలా. ఆయన చేసిన సినిమాలన్నీ సూపర్ హిట్స్. ఇంకొక గొప్ప విషయం ఏంటంటే, ఇందులో పలువు స్టార్స్ నటించారు. చాలాఏళ్ల తర్వాత సత్యరాజ్‌తో చేస్తున్నా. ఇక శ్రుతిహాసన్, ఉపేంద్ర, సౌబిన్‌లతో పాటు ఆమిర్‌ఖాన్ స్పెషల్ అపియరెన్స్ ఉంది. సౌత్ ఫిలిమ్స్ ఆయన ఫస్ట్ టైం యాక్ట్ చేస్తున్నారు. ముఖ్యంగా నాగార్జున గారు ఇందులో విలన్‌గా చేస్తున్నారు. 'కూలీ' సబ్జెక్ట్ విన్న వింటనే సైమన్ పాత్ర నేనే చేయాలన్న ఆసక్తి కలిగింది. ఆ పాత్ర ఎవరు చేస్తారా? అని ఎదురుచూశా. ఎందుకంటే చాలా స్టైలిష్‌గా ఉంటుంది. ఆర్నెళ్ల పాటు వెతికాం. ఈ పాత్ర గురించి ఒక యాక్టర్ తో ఆరుసార్లు సిటింగ్ అయింది. ఆయన్ని ఎలాగైనా ఒప్పిస్తాను అని లోకేశ్ నాతో అన్నారు. 'ఎవరు ఆయన' అని నేను అడిగా. నాగార్జున పేరు చెప్పగానే షాక్ అయ్యాను. ఆ తర్వాత ఆయన ఒప్పుకొన్నారని తెలిసి హ్యాపీగా అనిపించింది. నాగార్జున గారు డబ్బు కోసం సినిమాలు చేసే వ్యక్తి కాదు. ఆయనకు ఆ అవసరం లేదు. ఎప్పుడూ మంచివాడిగానే చేయాలా? అని ఆయన సైమన్ పాత్రకు ఒప్పుకొని ఉంటారు. మేమిద్దరం 33 ఏళ్ల కిందట ఒక సినిమా చేశాం. అప్పుడు ఎలా ఉన్నారో, ఇప్పుడూ అలాగే ఉన్నారు. ఇంకా యంగ్ గా కనిపిస్తున్నారు. నాకు జుట్టు కూడా ఊడిపోయింది. నాగార్జున గారితో పని చేస్తుండగా 'మీ ఆరోగ్య రహస్యం ఏంటి' అని అడిగాను. 'ఏమీ లేదు సర్.. వ్యాయామం, స్విమ్మింగ్, కొద్దిగా డైట్. సాయంత్రం 6 గంటలకు డిన్నర్ అయిపోతుంది. మా నాన్న నుంచి వచ్చిన జీన్స్ కూడా ఒక కారణం. దాంతో పాటు, నా నాన్న నాకో సలహా ఇచ్చారు. 'బయట విషయాలు తలలోకి ఎక్కించుకోవద్ద'ని చెప్పారు' అని నాగార్జున గారు నాతో చెప్పారు. 17 రోజుల షెడ్యూల్ కోసం ఇద్దరం థాయ్‌లాండ్ వెళ్లాం. అది నా జీవితంలో మర్చిపోను. సైమన్ పాత్రలో ఆయన నటన చూస్తుంటే, నాకే ఆశ్చర్యమేసింది. బాషా– ఆంటోనీ ఎలాగో.. కూలీ–సైమన్ అలా ఉంటుంది. సైమన్ గా నాగార్జున అదరగొట్టేశారు. అనిరుధ్ రవిచంద్రన్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. సినిమా గొప్పగా ఆడాలని మీరు అందరూ ఆదరరించాలని కోరుకుంటున్నాను'అన్నారు.

డైరెక్టర్ లోకేష్ కనకరాజు మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఎంత పెద్ద ప్రాజెక్ట్ ని నాకు ఇచ్చిన మా ప్రొడ్యూసర్స్ కి థాంక్యూ. నన్ను ఈ ప్రాజెక్టులో బిలీవ్ చేసిన రజనీ సార్ కి థాంక్ యూ. అమీర్ ఖాన్ గారు సత్యరాజ్ గారు సౌబిన్ గారు ఉపేంద్ర గారికి థాంక్ యూ నాగార్జున గారిని ఈ సినిమాకి కన్విన్స్ చేయడం అనేది నాకు పెద్ద ఛాలెంజ్. దాదాపు 7 నరేషన్స్ ఇచ్చాను. ఫైనల్ గా ఆయన ఒప్పుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన ఈ సినిమాలో ఎంత అద్భుతంగా నటించారో మీరే చూడబోతున్నారు. అందరికీ థాంక్యూ సో మచ్.'అన్నారు.

శృతిహాసన్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ఈ సినిమా నాకు చాలా స్పెషల్. ఈ క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ లోకేష్ గారికి థాంక్యూ. నా క్యారెక్టర్ వెరీ స్పెషల్. రజనీకాంత్ గారితో వర్క్ చేస్తానని నేను ఎప్పుడూ ఊహించలేదు కూడా. ఈ సినిమాలో అవకాశం రావడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. నాగార్జున గారు ఫెంటాస్టిక్ . ఆడియన్స్ అందరు కూడా ఆయన క్యారెక్టర్ని లవ్ చేస్తారు. ఆగస్టు 14న తప్పకుండా ఈ సినిమాని అందరూ చూడాలని కోరుకుంటున్నాను'అన్నారు.

నిర్మాత సురేష్ బాబు మాట్లాడుతూ... అందరికి నమస్కారం. లోకేష్ తీసిన ఖైదీ విక్రమ్ సినిమాలో నాకు ఎంతగానో ఇష్టం. బ్యాడ్ బాయ్ క్యారెక్టర్ లో నాగార్జునని చూడడం చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. తన క్యారెక్టర్ చాలా అద్భుతంగా ఉంది. ఆడియన్స్ కూడా చాలా మెస్మరైజ్ అవుతారు, యాక్సెప్ట్ చేస్తారు. ఈ సినిమా చాలా అద్భుతమైన విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా టీమ్ అందరికీ గొప్ప సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నాను

సత్యరాజ్ మాట్లాడుతూ. అందరికి నమస్కారం. ఇది వెరీ బిగ్ ఫిలిం. ఈ సినిమాలో పార్ట్ కావడం చాలా ఆనందంగా ఉంది. సూపర్ స్టార్ రజిని గారు కింగ్ నాగార్జున గారు శృతిహాసన్ అమీర్ ఖాన్ శోభిన్ వీళ్ళ అందరితో కలిసి నటించడం చాలా గొప్ప అనుభూతి. ఈ సినిమా ఖచ్చితంగా చాలా పెద్ద విజయం సాధించబోతుంది'అన్నారు.

నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ.. తెలుగు సినిమా పరిశ్రమలో తెలుగు సినిమాలో నాగార్జున గారు ఎన్నో వైవిధ్యమైన పాత్రలు చేశారు. ఫస్ట్ టైం లోకేష్ కనకరాజు డైరెక్షన్లో నెగటివ్ రోల్ చేస్తున్నారు. లోకేష్ గారు తన సినిమాలో ప్రతి క్యారెక్టర్ ని అద్భుతంగా డిజైన్ చేస్తారు. నాగార్జున గారు అన్నమయ్యతో ఒక కొత్త ట్రెండ్ ఎలా సెట్ చేశారో ఈ సినిమాతో ఇప్పుడు నెగిటివ్ రోల్ లో అలాంటి కొత్త ట్రెండ్ సెట్ చేయబోతున్నారు. ఆయన నెగిటివ్ రోల్ లో కనిపించడం ఈ సినిమాకి చాలా పెద్ద ఎసెట్ కాబోతోంది. ప్రేక్షకులు కూడా ఇప్పుడు హీరోలని హీరోలుగా చూడటానికి ఇష్టపడటం లేదు. హీరోలు ఏదో కొత్తగా చేస్తేనే చూస్తున్నారు. పుష్ప కేజీఎఫ్ ఇలా ఎన్నో సినిమాల్లో మనం చూసాం. న్యూ వరల్డ్ లో వస్తున్న నాగార్జున గారికి వెల్కమ్. రజనీకాంత్ గారు బాషాని గుర్తు చేశారు. ఈ సినిమా వరల్డ్ వైడ్ లో ఒక సెన్సేషన్ హిట్ కాబోతోంది. ఈ సినిమాని తెలుగులో రిలీజ్ చేసే అవకాశం ఇచ్చిన సన్ పిక్చర్స్ వారికి థాంక్యూ సో మచ్' అన్నారు

## చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెంబర్ 3గా వేణు దోనేపూడి నిర్మాతగా కొత్త చిత్రం ప్రారంభం



చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్ 3గా వేణు దోనేపూడి నిర్మాతగా గుణి మంచికంటి దర్శకత్వంలో అతిరథ మహారథుల సమక్షములో కొత్త సినిమాను ప్రారంభమైంది. టిను ఆనంద్, ఉపేంద్ర, జార్జ్ మరియన్, అక్షయ్ , విష్ణు, కార్తికేయ, ఆస్తా, మాళవి తదితరులు ప్రధాన పాత్రల్లో రూపొందనున్న ఈ చిత్ర ప్రారంభోత్సవం సోమవారం నాడు ఘనంగా జరిగింది. ఈ చిత్రానికి కొండల్ జిన్నా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమానికి రమేష్ ప్రసాద్ అక్కినేని, ఆది శేషగిరి రావు ఘట్టమనేని, కేఎస్ రామారావు, డైరెక్టర్ పి. మహేష్ బాబు, కేఎల్ నారాయణ, తమ్మారెడ్డి భరద్వాజ్, పరుచూరి గోపాలకృష్ణ, బి గోపాల్, కోటగిరి వెంకటేశ్వరరావు, మాధవపెద్ది సురేష్, జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు వంటి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి రమేష్ ప్రసాద్ అక్కినేని స్క్రిప్ట్‌ను అందించగా.. ఆది శేషగిరి రావు క్లాప్ కొట్టారు. కేఎస్ రామారావు కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. మహేష్ బాబు.పి గౌరవ దర్శకత్వం వహించారు. నేపాల్ దేశ రాజవంశానికి చెందిన సమృద్ధి ఈ చిత్రంతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమవుతోంది. త్వరలోనే సినిమాకు సంబంధించిన మరికొన్ని ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ తెలియజేస్తామని చిత్ర యూనిట్ తెలియజేసింది.



## 'క' చిత్రం మేకర్స్ నుండి రాబోతున్న మరో డిఫరెంట్ న్యూఏజ్ కాన్సెప్ట్ చిత్రం 'శ్రీ చిదంబరం' టైటిల్ గ్లింప్స్ విడుదల

కిరణ్ అబ్బవరం హీరోగా రూపొందిన 'క' చిత్రం ఎంతటి సన్సేషనల్ బ్లాక్‌బస్టర్ హిట్ చిత్రంగా నిలిచిందో అందరికి తెలిసిందే. ఇప్పుడు 'క' చిత్రాన్ని నిర్మించిన మేకర్స్ మరో డిఫరెంట్ అండ్ న్యూ ఏజ్ కాన్సెప్ట్ ఫిల్మ్‌తో రాబోతున్నారు. శ్రీ చక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో చింతా వినీషా రెడ్డి, చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి వినయ్ రత్నం దర్శకుడు. వంశి తుమ్మల, సంధ్య వశిష్ట హీరో, హీరోయిన్స్‌గా నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్‌ను సోమవారం కథానాయకుడు కార్తీకేయ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందజేశాడు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ " యంగ్‌స్టర్స్ అంతా కలిసి చేసిన ఫ్రెష్ ఫీల్ వున్న చిత్రమిది. మెల్లకన్ను ఉన్న యువకుడు ఇన్‌సెక్యూర్‌తో కళ్ళద్దాలు పెట్టుకుని లైఫ్‌ని మేనేజ్ చేస్తుంటాడు. అలాంటి అబ్బాయి లవ్‌లో పడితే ఏం జరుగుతుంది అనే ఓ ఫన్ డ్రామా చుట్టు జరిగే కథ ఇది. బ్యూటిఫుల్ విలేజ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రతి పాత్ర, ప్రతి సన్నివేశం ఎంతో సహజంగా ఉంటుంది. చిత్రంలో అన్ని ఎమోషన్స్ ఉంటాయి. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు పూర్తి సంతృప్తినిచ్చే చిత్రమిది' అన్నారు. వంశీ తుమ్మల, సంధ్య వశిష్ఠ, కల్పలత గార్లపాటి, తులసి, కిట్టయ్య, గోపీనాథ్ (గోపీ హ్యాపీ), శివకుమార్ మట్ట, అరుణ్‌కుమార్, శంకర్, నాయుడు ఫణి నటిస్తున్నారు.

## సోనూ సూద్ చేతుల మీదుగా 'ఆల్ఫాలీట్' లాంచ్

భారతదేశంలో అత్యంత పారదర్శకమైన, ల్యాబ్–పరీక్షించిన, అమెరికా ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన హెల్త్ సప్లిమెంట్లను అందించాలనే లక్ష్యంతో 'ఆల్ఫాలీట్' (Alphlete) బ్రాండ్ మార్కెట్లోకి అడుగుపెట్టింది. నగరంలోని ట్రైడెంట్ హోటల్‌లో జరిగిన ఈ గ్రాండ్ లాంచ్



వేడుకలో 'ఇండియన్ రియల్ హీరో' సోనూ సూద్ ముఖ్య అతిథిగా పాల్గొని, 'ఆల్ఫాలీట్' బ్రాండ్‌ను ఆవిష్కరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోనూసూద్ తో పాటు మిస్ ఇండియా మానస ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. "Authentic – Exclusive – Performance" అనే నినాదంతో ప్రజల ముందుకు వచ్చిన ఆల్ఫాలీట్, ఆరోగ్యాన్ని ప్రోత్సహించే అత్యుత్తమ సప్లిమెంట్లను అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా సోనూసూద్ మాట్లాడుతూ.."ఆల్ఫాలీట్ వంటి ఒక అద్భుతమైన బ్రాండ్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా ఫౌండర్లు సురేష్ శుక్లా, శ్రవణ్ ఘంటలకు నా హృదయపూర్వక అభినందనలు.ఈ రోజుల్లో యువత ఫిట్‌నెస్‌పై ఎంతో శ్రద్ధ చూపుతోంది. అయితే, మార్కెట్లో కల్తీ సప్లిమెంట్ల బెడద కూడా అదే స్థాయిలో పెరిగింది. ఇది ఎంతో ఆందోళన కలిగించే విషయం. సరైన సప్లిమెంట్స్ తీసుకోకపోతే ఆరోగ్యానికి మేలు జరగకపోగా, తీవ్రమైన హాని కలిగే ప్రమాదం ఉంది.ఇలాంటి సమయంలో, పూర్తి పారదర్శకతతో, ల్యాబ్–టెస్టులు చేసి, అమెరికా ప్రమాణాలతో నాణ్యమైన ఉత్పత్తులను అందించాలనే ఆల్ఫాలీట్ సంకల్పం ప్రశంసనీయం. ఫిట్‌నెస్‌లో సప్లిమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయి, కానీ సరైనవి ఎంచుకోవడం అంతకంటే ముఖ్యం. ఆల్ఫాలీట్ నాణ్యత విషయంలో తీసుకుంటున్న శ్రద్ధ, వినియోగదారుల పట్ల వారికున్న బాధ్యతను తెలియజేస్తుంది.ఫిట్‌నెస్ ఔత్సాహికులు, యువత సరైన సమాచారంతో, నమ్మకమైన బ్రాండ్లను ఎంచుకోవాలి. ఆల్ఫాలీట్ ఆ నమ్మకాన్ని నిలబెడుతుందని నేను విశ్వసిస్తున్నాను. ఈ బ్రాండ్ విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను," అని అన్నారు.భారత మార్కెట్‌లో నమ్మకాన్ని నింపడమే లక్ష్యం – సురేష్ శుక్లా, ఫౌండర్ & సీఈఓఈ సందర్భంగా ఆల్ఫాలీట్ ఫౌండర్ & సీఈఓ సురేష్ శుక్లా మాట్లాడుతూ, "భారతదేశ సప్లిమెంట్ మార్కెట్‌లో విశ్వసనీయత, పారదర్శకత కొరవడింది, ఈ లోటును పూడ్చేందుకే ఆల్ఫాలీట్‌ను స్థాపించాం. అమెరికాలో ఎంబీఏ పూర్తి చేసి, ఫిట్‌నెస్, బాడీబిల్డింగ్‌పై ఉన్న మక్కువతో, భారతీయ వినియోగదారులకు 100% అసలైన, క్యూఆర్–కోడ్ వెరిఫైడ్, యూఎస్ ప్రమాణాలతో కూడిన ల్యాబ్–టెస్టెడ్ సప్లిమెంట్లను అందించాలనే లక్ష్యంతో ఈ బ్రాండ్‌ను ప్రారంభించాం" అని వివరించారు.

ఇది కేవలం వ్యాపారం కాదు, ఒక ఉద్యమం – శ్రవణ్ ఘంట , – కో–ఫౌండర్ & సీఎఫ్ఓఆల్ఫాలీట్ కో–ఫౌండర్, సీఎఫ్ఓ శ్రవణ్ ఘంట మాట్లాడుతూ, "సురేష్ శుక్లా ఆలోచన, ఆశయం నచ్చి ఈ ప్రయాణంలో భాగస్వామి అయ్యాను. నాణ్యత విషయంలో రాజీలేని, సమాజ శ్రేయస్సును కాంక్షించే నమ్మకమైన బ్రాండ్‌ను నిర్మించడమే మా ధ్యేయం. ఆల్ఫాలీట్ కేవలం వ్యాపారం మాత్రమే కాదు, ప్రజల ఆరోగ్యానికి, సాధికారతకు పాటుపడే ఒక ఉద్యమం" అని పేర్కొన్నారు.



## రెబల్ స్టార్ ప్రభాస్ "రాజా సాబ్" సినిమా నుంచి బ్యూటిఫుల్ హీరోయిన్ మాళవిక మోహనన్ బర్త్ డే పోస్టర్ రిలీజ్

బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ మాళవిక మోహనన్ రెబల్ స్టార్ ప్రభాస్ "రాజా సాబ్"తో టాలీవుడ్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. ఈ రోజు ఆమె పుట్టినరోజు సందర్భంగా మూవీ టీమ్ బర్త్ డే విశెస్ తో స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేసింది. ఈ పోస్టర్ లో చీరకట్టులో ట్రెడిషనల్ గా కనిపించి ఆకట్టుకుంటోంది మాళవిక. కొద్ది రోజుల క్రితం రిలీజ్ చేసిన "రాజా సాబ్" టీజర్ లో మాళవిక స్టన్నింగ్ లుక్స్, బ్యూటిఫుల్ అప్పీయరెన్స్ ఆడియెన్స్ ను మెస్మరైజ్ చేసింది. ఈ మూవీలో మాళవిక నటన, అందం ప్రత్యేక ఆకర్షణ కానుంది. "రాజా సాబ్" లాంటి క్రేజీ మూవీతో తెలుగు ఆడియెన్స్ కు పరిచయం కావడం ఎంతో ప్రత్యేకంగా భావిస్తోంది మాళవిక మోహనన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న "రాజా సాబ్" సినిమాను టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్నారు. ఈ సినిమా త్వరలో హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం.. ఐదు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756